www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 148   సోమవారం, అక్టోబర్ 12, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## సీఎం విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించిన ప్రధాని మోదీ



**రూ.13 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం**

**చెన్నై, అక్టోబర్ 11:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం తమిళనాడులో పర్యటించారు. చెన్నై మెట్రో రైలు రెండో దశలో భాగంగా రూ.4,900 కోట్ల వ్యయంతో నిర్మించిన పూందమల్లివడపళని మార్గాన్ని ప్రారంభించారు. అనంతరం తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌తో కలిసి పోరూరు బైపాస్ స్టేషన్ నుంచి మిగతా2లో...

## సుప్రీంకోర్టుకు మార్చ్‌గా తరలిరండి!

**యువతకు రాహుల్‌గాంధీ పిలుపు**

**ఓట్ల చోరీని అడ్డుకోవాలి.. సీఈసీ రాజీనామా చేయాలి**

**సోమవారం ప్రజాస్వామ్య పరిరక్షణకు నిరసన ప్రదర్శన**



2లో

## ఢిల్లీలో యువతపై పోలీసుల లాఠీచార్జి!

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ ఆందోళనలు**

**సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్‌పై దాడి.. ఆస్పత్రికి తరలింపు**

**విద్యార్థులు, యువజన సంఘాల కార్యకర్తల అరెస్టులు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:**దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువజన సంఘాల ఆందోళనలపై పోలీసులు, కేంద్ర భద్రతా బలగాలు కఠినంగా వ్యవహరించాయని నవతెలంగాణ కథనం పేర్కొంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి, యువజన

మిగతా2లో...

# సర్‌తో గట్టెక్కేందుకు కమలం కుట్ర!

**● గోవాలో ఓట్ల తొలగింపుతో మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ యత్నం ● భూములు అన్యాక్రాంతం.. అభివృద్ధిని గాలికొదిలేశారు ● బీజేపీ పాలనతో విసిగిపోయిన ప్రజలు: సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, అక్టోబర్ 11:** గోవాలో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఓట్ల తొలగింపుతో మూడోసారి అధికారంలోకి రావాలని కమలం పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ముఖ్యంగా పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గోవా కాంగ్రెస్ మిగతా2లో...



## స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

**నేతలంతా సమన్వయంతో పనిచేయాలి: చంద్రబాబు**

**అమరావతి, అక్టోబర్ 11:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ సన్నాహాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముమ్మరం చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నేతలకు సూచించారు. మంత్రులు, జిల్లా

మిగతా2లో...

## గిరిజన గ్రామాలకు అభివృద్ధి బాట!

**రహదారుల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యం: పవన్ కల్యాణ్**

**రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0' పనులు**



2లో

## బారికేడ్లు తొలగించండి.. మెట్రోను నడపండి!

**● కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ● ప్రజా రవాణాను నిలిపివేయడం సరికాదు**

**● శాంతియుత నిరసనలకు అవకాశం కల్పించాలి.. అక్రమ నిర్బంధాలు వద్దు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రహదారులపై ఏర్పాటు చేసిన బారికేడ్లను వెంటనే సమీక్షించి, శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ అవసరాలకు తప్పనిసరి కానివాటిని తొలగించాలని అధికారులను ఆదేశించింది. మెట్రో రైళ్లు, రైల్వే సేవలను సాధారణంగా కొనసాగించాలని, ప్రజల రాకపో కలకు అనవసరమైన ఆటంకాలు కల్పించవద్దని స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరిగిన నిరసనల నేపథ్యంలో పోలీసులు విధించిన మిగతా2లో...

## భారత్ - జపాన్ స్నేహబంధం చిరకాలం!

**● సాంకేతికత, పరిశ్రమలు, పెట్టుబడుల రంగాల్లో మరింత సహకారం**

**● హైదరాబాద్‌లో ఘనంగా జపాన్ ఫెస్టివల్2026 ● పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య విలువలే రెండు దేశాల బంధానికి పునాది: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**హైదరాబాద్, అక్టోబర్ 11:** భారత్, జపాన్ దేశాల మధ్య ఎన్నో ఏళ్లుగా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతున్నాయని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, ఆర్థిక సహకారం రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ హైటెక్ సిటీలోని సైబర్ గార్డెన్స్‌లో నిర్వహించిన జపాన్ ఫెస్టివల్2026లో రాష్ట్ర విద్యుత్, గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన

మిగతా2లో...



2లో

## నాలుగైదు రోజుల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన!

**- ఆశావహుల జాబితా అధిష్ఠానానికి పంపించాం: రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం.. యాసంగి సాగు వద్దు!



2లో

## సిరిసిల్లలో శాశ్వత క్యాంపస్ నిర్మాణం చేపట్టండి!

**- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి**

**- రూ.402 కోట్లతో మంజూరైన పనుల్లో జాప్యం ఎందుకు?**

**- కొత్త భవనం పూర్తయ్యే వరకు ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించాలి**



2లో

# ఢిల్లీలో యువతపై పోలీసుల లాఠీచార్జి!

(మొదటి పేజీ తరువాయి)

సంఘాలు ఆదివారం కన్నాట్ ప్లేస్ పరిసరాల్లో నిరసనలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయగా, లాఠీచార్జిలో కొందరు గాయపడినట్లు కథనం తెలిపింది.రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్ సమీపం నుంచి జంతర్ మంతర్ వైపు ర్యాలీగా బయలుదేరిన కార్యకర్తలను పాలికా బజార్ ప్రాంతంలో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆందోళనకారులను చుట్టుముట్టి పోలీసు వాహనాల్లోకి ఎక్కించారని, వాహనాల్లోనూ దాడులు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని కథనం పేర్కొంది. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తదితర సంఘాల నాయకులు, కార్యకర్తలు నిరసనల్లో పాల్గొన్నారు.సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ నిరసన ప్రాంతంలో మీడియాతో మాట్లాడుతుండగా పోలీసులు ఆయనపై దాడి చేశారని కథనం ఆరోపించింది. ఆయన స్పృహ కోల్పోయిన అనంతరం రోడ్డుపక్కన వదిలివేయగా, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఆటోలో రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బ్రిట్టాస్‌ను సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, ఇతర నాయకులు పరామర్శించారు.ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భారీగా పోలీసు, కేంద్ర భద్రతా బలగాలను మోహరించినప్పటికీ ఆందోళనలు కొనసాగాయని కథనం వివరించింది. సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల్లో నిరసనలు, అరెస్టులు కొనసాగినట్లు పేర్కొంది. ఎన్నికల కమిషన్ వ్యవహారాలు, ఓటర్ల జాబితాపై నిరసనకారులు ప్రశ్నలు లేవనెత్తుతూ సీఈసీ రాజీనామాను డిమాండ్ చేశారు.

# సర్‌తో గట్టెక్కేందుకు కమలం కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఆదివారం చీఫ్టెన్స్ స్మారకం నుంచి కున్కోలిమ్ బస్టాండ్ వరకు నిర్వహించిన పాదయాత్రలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. గోవాలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే స్థానిక ప్రజలు తమ సొంత రాష్ట్రంలోనే పరాయివారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల భూములు, ఆస్తులు, హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్‌గాంధీ ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గోవా పర్యటనకు రావాల్సి ఉన్నప్పటికీ, ఢిల్లీలో నిరసన కార్యక్రమాల కారణంగా రాలేకపోయారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయన ప్రతినిధిగా తాను గోవాకు వచ్చానని చెప్పారు. బీజేపీ పాలనలో రాష్ట్రంలోని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, అభివృద్ధిని పక్కనపెట్టి స్థానిక ఆస్తులను ఇతరులకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.గోవా యువత మాదకద్రవ్యాల బారిన పడుతోందని, రాష్ట్రం మాదకద్రవ్యాల సరఫరాకు కేంద్రంగా మారుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'నషా ముక్త్ భారత్' గురించి మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి గోవాలో ఈ సమస్యను ఎందుకు అరికట్టడం లేదని ప్రశ్నించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ముఠాలు, భూకబ్జాదారుల ప్రభావం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సూచించారు. గోవా ప్రజలు గతంలో రెండుసార్లు బీజేపీని నమ్మి మోసపోయారని, మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని రేవంత్‌రెడ్డి కోరారు. కాంగ్రెస్‌కు కాకుండా ఇతర పార్టీలకు వేసే ఓట్లు బీజేపీకి లాభం చేకూర్చవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. గోవా ప్రజల హక్కులు, భూములు, సంస్కృతి, పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు.బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోరును రాముడు, రావణుడి మధ్య పోరుతో పోల్చిన రేవంత్‌రెడ్డి.. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర చేపట్టారని, ప్రధాని మోదీ దేశంలో విభజన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. గోవా ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. 2026లో కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్న రేవంత్‌రెడ్డి, 2027లో గోవాలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గోవా నుంచి ఢిల్లీ ఎర్రకోట వరకు త్రివర్ణ పతాకం ఎగరడం ఖాయమని వ్యాఖ్యానించారు.**స్థానిక గుర్తింపును కాపాడేందుకు యాత్ర** గోవా భూములు, పర్యావరణం, సంస్కృతి, వారసత్వం, స్థానిక గుర్తింపును కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ 'గోయ్ రాఖోన్స్' యాత్రను చేపట్టింది. గత నెల 22న పనాజీలో ప్రారంభమైన ఈ యాత్ర 27 రోజులపాటు రాష్ట్రంలోని 40 నియోజకవర్గాలను కవర్ చేయనుంది. 18న యాత్ర ముగియనుంది. బీజేపీ ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం తోపాటు స్థానిక హక్కుల పరిరక్షణకు మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

# గిరిజన గ్రామాలకు అభివృద్ధి బాట!

**పోలవరం జిల్లా, అక్టోబర్ 11:** గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గిరిజన గ్రామా లకు రహదారి సౌకర్యం కల్పించడంతోపాటు విద్య, వైద్యం, రవాణా, ఉపాధి అవకాశాలను మెరుగు పరచడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. ఆదివారం పోలవరం జిల్లా కాకవాడలో పర్యటించిన ఆయన 'అడవితల్లి బాట' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రహదారులు లేక గిరిజనులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, వైద్య సేవల కోసం రోగులను డోలీలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితులు మారాలని పవన్ కల్యాణ్ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి అధిక వ్యయం అవుతున్న ప్పటికీ వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. రోడ్డు లేని గిరిజన గ్రామం ఉండకూడదనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు.'అడవితల్లి బాట 2.0'లో భాగంగా రూ.2,052 కోట్లతో 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రహదారి సౌకర్యం కల్పిస్తే గిరిజన విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లడం, ప్రజలకు వైద్య సేవలు పొందడం, రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్లకు తీసుకెళ్లడం సులభమవుతుందని వివరించారు. అల్లూరి సీతారామరాజు తనకు స్ఫూర్తి అని, గిరిజనుల సంక్షేమం కోసం పనిచేయడం బాధ్యతగా భావిస్తున్నానని పవన్ కల్యాణ్ అన్నారు. రాకోట ప్రాంతంలో వెదురుతో వస్తువులు తయారు చేసే గిరిజనులకు మార్కెట్ సదుపాయం కల్పించేం దుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ప్రస్తుతం అభివృద్ధిపైనే దృష్టి పెట్టామని పేర్కొన్న పవన్ కల్యాణ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

## సిరిసిల్లలో శాశ్వత క్యాంపస్ నిర్మాణం చేపట్టండి!

**హైదరాబాద్, అక్టోబర్ 11:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు శాశ్వత క్యాంపస్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. మండేపల్లి గ్రామంలో కళాశాల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, నిర్మాణ పనులు మొదలుకాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుత ప్రాంగణం నుంచి కళాశాలను మరో ప్రైవేటు భవనానికి తరలించాలనే ప్రతిపాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని కేటీఆర్ అభిప్రాయ పడ్డారు. తరగతులు, విద్యా కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండేపల్లిలో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేసి, పనులను వేగవంతం చేయాలని కేటీఆర్ కోరారు. కొత్త క్యాంపస్ నిర్మాణం పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగిం చేందుకు అనుమతించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించాలని కోరారు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం..

# యాసంగి సాగు వద్దు!

- రైతులకు మంత్రి పొంగులేటి సూచన
- సాగునీటితోపాటు తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం
- నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

**హైదరాబాద్, అక్టోబర్ 11:** ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాలు తగ్గే అవకాశం ఉందని, దీంతో సాగునీటితోపాటు తాగునీటి అవసరాలను తీర్చడం సవాలుగా మారవచ్చని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఈ యాసంగిలో పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు.ఇప్పటికే పంటలు సాగు చేసిన రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ నిర్ణయాలు తీసుకోవాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని కోరారు. వ్యవసాయ అవసరాలతోపాటు ప్రజల తాగునీటి అవసరాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.విద్యుత్ వినియోగంలోనూ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన మేరకే విద్యుత్‌ను ఉపయోగించాలని పొంగులేటి సూచించారు. భవిష్యత్తులో నీటి కొరతతో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం సూచించే మార్గదర్శకాలను రైతులు, ప్రజలు పాటించాలని కోరారు.

## జిబూటీలో ఘోర పడవ ప్రమాదం..139 మంది మృతి

### - మరో 116 మంది గల్లంతు.. మృతుల్లో 15 మంది చిన్నారులు

**జిబూటీ, అక్టోబర్ 11:** తూర్పు ఆఫ్రికా దేశమైన జిబూటీ తీరంలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. వలసదారులతో యెమెన్‌కు వెళ్తున్న పడవ బోల్తాపడటంతో 139 మంది మరణించగా, మరో 116 మంది గల్లంతయ్యారు. ఈ విషయాన్ని అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) వెల్లడించింది.ఈ నెల 8న సుమారు 350 మందితో బయలుదేరిన పడవ, ఒబాక్ పట్టణానికి ఉత్తరాన గుహెరా సమీపంలో ప్రమాదానికి గురైంది. మృతుల్లో 15 మంది చిన్నారులు ఉన్నారు. 80 మందికి పైగా ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. గల్లంతైన వారి కోసం జిబూటీ అధికారులు, ఐఓఎం సిబ్బంది గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. బాధితులకు వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం కల్పిస్తున్నారు.ఆఫ్రికా దేశాల నుంచి గల్ఫ్ ప్రాంతాలకు వెళ్లే వలసదారులు ఈ ప్రమాదకర సముద్ర మార్గాన్ని వినియోగిస్తుంటారు. ఉపాధి, మెరుగైన జీవితం కోసం చేపడుతున్న ప్రయాణాలు ప్రాణాంతకంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వలసదారుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

## సీఎం విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పూందమల్లి బైపాస్ స్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించారు.ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో రూ.13 వేల కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు చేశారు. పూర్తయిన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. చెన్నై మెట్రో రెండో దశలోని కొత్త మార్గం నగరంలోని పలు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలను మెరుగుపరచనుంది. ఈ మార్గంలో ప్రత్యేకంగా 3.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ నిర్మాణం ఉంది.రోడ్డు రవాణా, రైల్వేలు సహా వివిధ రంగాలకు చెందిన ప్రాజెక్టులు తమిళనాడు మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడతాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మెట్రో ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి విజయ్ కలిసి రైలులో ప్రయాణించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ర

# సుప్రీంకోర్టుకు మార్చ్‌గా తరలిరండి!

**న్యూఢిల్లీ,అక్టోబర్ 11:** యువతపై పోలీసులు, బీజేపీకి చెందిన వ్యక్తులు దాడులు చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు సోమవారం సుప్రీంకోర్టు వైపు మార్చ్ నిర్వహిస్తామని ప్రకటించారు. యువత, ప్రతిపక్ష పార్టీలు, పౌర సంఘాలు, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్నవా రంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఢిల్లీలో శనివారం శాంతియుతంగా నిరసన తెలిపిన యువతపై దాడులు జరిగాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఓట్ల చోరీ ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతిపత్రం అందజేస్తామని వెల్లడించారు.పార్టీలు, కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని రాహుల్‌గాంధీ కోరారు. ప్రేమ, సోదరభావం, దేశభక్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పరిశీలకులు, ముఖ్య నేతలతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.2024 ఎన్నికల కంటే ఎక్కువ ఓట్ల శాతం సాధించేలా కృషి చేయాలని, నేతల పనితీరును సమీక్షించి రేటింగ్‌లు ఇస్తామని చంద్రబాబు తెలిపారు. కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం క్షేత్రస్థాయి వరకు ఉండాలని, ఉమ్మడిగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాబోయే 50 రోజులు ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేయాలని పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం మేర పార్టీ టికెట్లు కేటాయించే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు. 'జయహో బీసీ! జనాభాలో సగంకూటమి ఇచ్చింది బలం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నేతలకు చెప్పారు.స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలిస్తే రాష్ట్రంలో 'ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పడుతుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి సమన్వయ కమిటీలను క్రియాశీలం చేయాలని, ప్రత్యర్థి పార్టీల విమర్శలకు వాస్తవాలతో సమాధానం ఇవ్వాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో గత వైసీపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేశారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

## బారికేడ్లు తొలగించండి.. మెట్రోను నడపండి!

(మొదటి పేజీ తరువాయి)

ఆంక్షలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే వారిని అక్రమంగా నిర్బంధించరాదని, చట్టప్రకారం మాత్రమే చర్యలు తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది.ప్రజల స్వేచ్ఛాయుత రాకపోకలకు, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలకు అవకాశం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొంది. శాంతిభద్రతలను కాపాడే పేరుతో సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని సూచించింది. ఇంటర్నెట్ సేవలకు అనవసరంగా అంతరాయం కలగకుండా చూడాలని కూడా ఆదేశించింది.మెట్రో, రైల్వే స్టేషన్ల మూసివేతతో ఉద్యోగులు, విద్యార్థులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. భద్రతా కారణాలతో అవసరమైన పరిమితులు విధించవచ్చని, అయితే ప్రజా రవాణా పూర్తిగా నిలిచిపోయేలా చర్యలు ఉండకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది.ప్రజల ప్రయాణ స్వేచ్ఛను కాపాడుతూ, చట్టబద్ధమైన పరిమితుల పరిధిలో శాంతిభద్రతలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు సూచించింది.

## భారత్ - జపాన్ స్నేహబంధం చిరకాలం!

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. సాంకేతికత, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, విద్య, సాంస్కృతిక మార్పిడి వంటి రంగాల్లో భారత్, జపాన్ సంబంధాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని చెప్పారు. హైదరాబాద్ సమాచార సాంకేతికత, ఔషధాలు, జీవసాంకేతికత, పారిశ్రామిక అభివృద్ధి రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.జపాన్‌లోని హిరోషిమా ప్రాంతంతో పెట్టుబడులు, ఆధునిక తయారీ, సాంకేతికత, నూతన ఆవిష్కరణల రంగాల్లో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయని స్పీకర్ పేర్కొన్నారు. హిరోషిమా శాంతి, స్థిరత్వం, మానవ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.భారత్, జపాన్ మధ్య ఇప్పటికే ఉన్న స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని, ప్రజల మధ్య పరస్పర సంబంధాలు పెంపొందించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇరు దేశాల సహకారం ద్వారా పారిశ్రామిక, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని పేర్కొన్నారు.

# నాలుగైదు రోజుల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన!

- ఆశావహుల జాబితా అధిష్ఠానానికి పంపించాం: రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాలుగైదు రోజుల్లో బీజేపీ అభ్యర్థులను ప్రకటిస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థులుగా పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల పేర్లను ఇప్పటికే పార్టీ అధిష్ఠానానికి పంపించామని వెల్లడించారు. తుది నిర్ణయం అధిష్ఠానమే తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయాలా? వద్దా? అనే అంశంపై కూడా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని రాంచందర్‌రావు పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.అంతకుముందు రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఇప్పటికే కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించగా, బీఆర్ఎస్

# రామప్పకు పూర్వ వైభవం

- భక్తులకు మెరుగైన సౌకర్యాలు
- ఈవో భాస్కర్ సేవలు అభినందనీయం
- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్

**(రామప్ప )ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (పీపుల్స్ న్యూస్)**
భక్తి భావంతో పాటు అరుదైన సేవా దృక్పథం కలిగిన అధికారి రామప్ప ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ అని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కొనియాడారు.ఆదివారం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడమైన పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం ఆయన ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. వందల ఏళ్ల నాటి రామప్ప ఆలయ ప్రధాన సోమసూత్ర ద్వార సమస్యను భారత పురావస్తు శాఖతో సమన్వయం చేసుకుని కేవలం ఐదు నెలల్లో పరిష్కరించడం మామూలు విషయం కాదన్నారు. దాతల సహకారంతో భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పనులు ఎంతో అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, అలసత్వం లేని పనితీరు, వృత్తి పట్ల అంకితభావం భాస్కర్ గారి ప్రత్యేకత అని, ఇదే స్ఫూర్తితో రామప్ప ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఉన్నత అధికారిగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం



లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొమురవెల్లి రమేష్, రెడ్ క్రాస్ కోశాధికారి శిరుప సతీష్, రైస్ మిల్లర్స్ సంఘ కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు అక్కల రఘు ఉత్తమ్, ములుగు ఆవోపా అధ్యక్షులు కొండ్లె కృష్ణమూర్తి, వ్యాపారవేత్తలు అక్కినపల్లి ప్రభాకర్, ఇమ్మడి రమణయ్య పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన పోర్చుగల్ దేశస్తురాలు



**( రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (పీపుల్స్ న్యూస్)**



ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం రామప్ప దేవాలయం చరిత్ర ను శిల్పకళా వైభవాన్ని టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిస్ట్ పోలిసులు అరుణ్ కుమార్, శ్రీనివాస్ ,శ్రీకాంత్, భద్రు దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# పూసల చైతన్య వేదిక





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర పూసల చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని నూతనంగా ప్రకటించడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కమిటీ పెద్దలు తీసుకున్న ఈ నిర్ణయానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పూసల బంధువులందరి తరపున ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సమావేశం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూరాష్ట్ర కమిటీ మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, జిల్లాలో పూసల కుల బంధువుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కమిటీ ప్రధాన లక్ష్యాలువిద్యా చైతన్యంజిల్లాలోని ప్రతి పూసల బిడ్డ చదువుకోవాలి. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, స్కాలర్ షిప్ లపై అవగాహన, ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తాము.ఉపాధి చైతన్యం:నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలు, బి సి కార్పొరేషన్ లోన్లపై అవగాహన కల్పించి, ఉపాధి దిశగా నడిపిస్తాము.కుల చైతన్యం – ఐక్యతజయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో – భూపాలపల్లి, చిట్యాల, మల్హార్, మొగుళ్లపల్లి, టేకుమట్ల, కాటారం, మహాదేవపూర్ మండలాల్లో కమిటీలను విస్తరించి, పూసల కులస్తులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి సంచార జాతి హక్కుల కోసం, అభ్యున్నతి కోసం పోరాడుతాము.
సంక్షేమ పథకాల అమలుప్రభుత్వం నుండి పూసల కులానికి రావాల్సిన సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చూస్తాము.ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి అన్ని మండలాల బాధ్యులు, కుల పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.చివరిగా, మాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర కమిటీకి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, జిల్లాలో పూసల చైతన్య వేదికను బలోపేతం చేస్తామని తీర్మానించడం జరిగింది.

**ఇట్లు,పూసల చైతన్య వేదిక,**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ. జిల్లా అధ్యక్షుడు ముదురుకొల్ల రవి జిల్లా ప్రధాన కార్యదర్శి. ణతీ.ముదురుకొల్ల తరుణ్**

## ఆశ వర్కర్స్ లపై వేధింపులు. ఒత్తిడి పని భారం ఆపాలి ..

**సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ....**

**బాలానగర్ అక్టోబర్ 12 ( పీపుల్స్ న్యూస్)**



బాలానగర్ పి హెచ్ సి మరియు సబ్ సెంటర్స్, యూపీస్సి లలో పని చేస్తున్న ఆశ వర్కర్స్ లపై పని భారం, అధిక వేధింపులు ఎక్కువ చేస్తున్నారు. ఈ కారణం గా ఆశల వర్కర్స్ మానసికంగా ఒత్తిడికి గురి అవుతున్నరానీ అనారోగ్య సమస్యల పాలవుతున్నారనీ రాజశేఖర్ అన్నారు. ఈ మధ్యకాలంలో చనిపోతున్న ఆశా వర్కర్స్ మానసిక ఒత్తిడి పని భారం కూడా ఒక భాగమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారుల వేధింపులు ఆపాలని, ఏన్ సి ల టార్చర్లు పెట్టడం తొ తీవ్రంగా మానసికంగా ఇబ్బందులు పడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్స్ ల పై వేధింపులు ఆపాలని అదేవిదంగా ఆశల పై వేధింపులు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 18,000 రూపాయలు ఫిక్స్ వేతనం ఇవ్వాలని కోరుతు ప్రభుత్వం ఏ పథకాలు తీసుకు వచ్చిన వాటిని ప్రజా లలో కీ తీస్కుకొని వెళ్లడం లో ఆశల వర్కర్లు ఉత్సాహంగా ఉన్నారు అని మరియు ఎన్నికల లో బిఎల్వోలుగా కూడా శ్రమిస్తున్న వారికి పారితోషకం ఇవ్వడం లో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బిల్లుల విషయంలో కాలయాపన చేస్తూ బిల్లులు ఆపుతామని కార్మికులను మనోవేదన కు గురించేస్తున్నారనీ అన్నారు.తమకు అనుకూలంగా లేని పక్షం లో ఆశ వర్కర్స్ అందరినీ ఐక్యం చేసి పి హెచ్ సి ల ముందు ఆందోళన పోరాటాలు చేస్తా అని ఓ ప్రకటన లో ఐలాపురం రాజశేఖర్ హెచ్చరించారు.

# బాలనగర్ డివిజన్ నవజీవన్ నగర్ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

**-- రంగు రంగుల పూల బతుకమ్మలతో సందడి చేసిన పిల్లలు మరియు ఆడపడుచులు.. ఆటపాటలతో మార్మోగిన కాలనీ.**




**బాలానగర్ అక్టోబర్ 12 ( పీపుల్స్ న్యూస్)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ నవజీవన్ నగర్ కాలనీలో అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తులు ధరించి, అందంగా ముస్తాబైన మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు, ఆడపడుచులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ లయబద్ధంగా నృత్యాలు చేశారు. 'ఒక్కేసి పువ్వేసి చందమామ..' అంటూ ఆలపించిన జానపద గీతాలు కాలనీ వీధుల్లో మారుమోగాయి. ఒకరితో ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా మహిళలంతా ఒకచోట చేరి పండుగను జరుపుకోవడం చూపరులను ఆకట్టుకుంది.తెలంగాణ నేల ప్రత్యేకతను, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ నవజీవన్ నగర్ కాలనీలో సంప్రదాయబద్ధంగా కొనసాగింది. పూల సోయగాలు, మహిళల కోలాహలం, బతుకమ్మ పాటలతో కాలనీ అంతా పండుగ శోభను సంతరించుకుంది. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి. మహిళలందరూ కలిసికట్టుగా పాల్గొని ఆనందంగా జరుపుకున్న ఈ బతుకమ్మ సంబరాలు నవజీవన్ నగర్ కాలనీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సంస్కృతి పట్ల వారికున్న అభిమానానికి ఈ వేడుకలు అద్దం పట్టాయి. పూల పండుగైన బతుకమ్మను భక్తి, ఆనందం, సంప్రదాయాల సమ్మేళనంగా జరుపుకుంటూ కాలనీవాసులు పండుగ సందడిని మరింత పెంచారు

## బహుజన బతుకమ్మ అందరూ కలిసి జరుపుకోవాలి: విమలక్క




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11:** బహుజన బతుకమ్మ సంబరాల్లో భాగంగా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలోని మల్లెల మడుగు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కామ్రేడ్ విమలక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవాలని.. లౌకిక పండుగగా నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు.పంటలకు ఎలాంటి అంటరానితనం లేనట్లే బతుకమ్మ పండుగకు కూడా ఎలాంటి వివక్ష ఉండకూడదని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా మహిళలంతా కలిసి పండుగను జరుపుకోవాలని అన్నారు. ఢిల్లీలో యువత చేపట్టిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని తాము భావిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడే ప్రమాదం ఉందని విమలక్క ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతులు.. జెన్ జి యువత కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడంతో పాటు రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు సమిష్టి కృషి అవసరమని అభిప్రాయపడ్డారు. మరోవైపు రసాయనాల వినియోగంతో పంటలు పండించడం వల్ల భూమి కలుషితమవుతోందని.. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. యువత ఆకాంక్షలు, రైతుల సమస్యలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై చైతన్యం పెరగాల్సిన ఉందని విమలక్క పేర్కొన్నారు.

# అతి త్వరలో రానున్నది బీసీల రాజాధికారం..

**సీపీఐ కూకట్పల్లి మండల కార్యదర్శి జీ. కృష్ణ .**

**బాలానగర్ అక్టోబర్ 12 ( పీపుల్స్ న్యూస్)**
ఆదివారం నాడు కూకట్పల్లి మండలం శ్రీశ్రీ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి మొదటి మహాసభ నిర్వహించడం జరిగినది ఈ యొక్క మహాసభకు కే మనోచారి అధ్యక్షత వహించగా బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాపిరాజు గారు జిల్లా కార్యదర్శి జి కృష్ణ హాజరై వారు మాట్లాడుతూ బీసీల విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి చిన్న చూపు పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ లందరూ ఐక్యమై బీసీల రాజ్యాధికారం సాధించుకోవాలని తెలపడం జరిగింది తర్వాత కూకట్పల్లి




మండలం బీసీ హక్కుల సాధన సమితి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా కే గంగన్న ప్రధాన కార్యదర్శిగా నారాయణ ఉపాధ్యక్షులుగా ఉండవల్లి రవికుమార్ సహాయ కార్యదర్శిగా రాజీవ్ గౌడ్ కోశాధికారిగా పెంటయ్య సభ్యులుగా కిష్టప్ప ఉమారాణి శ్రీను నర్సింలు జి రాములు కే కృష్ణ చారి తదితరులను ఎన్నుకోవడం జరిగింది

# అథ్లెటిక్స్‌లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థుల సత్తా

- జిల్లా స్థాయి పోటీల్లో 9 పతకాలు కైవసం.. మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, మూడు కాంస్యాలు









**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 11 పీపుల్స్ న్యూస్)**
రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్) విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ పరుగు పందాలు, క్రీడా విభాగాల్లో పోటీపడి మొత్తం తొమ్మిది పతకాలను సాధించారు. ఇందులో మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, మూడు కాంస్య పతకాలు ఉన్నాయి.అండర్–10 బాలికల విభాగంలో సీహెచ్ లాస్యశ్రీ 60, 200 మీటర్ల పరుగు పందాల్లో స్వర్ణ పతకాలు సాధించగా, లంక పార్వతి రెండు విభాగాల్లో రజత పతకాలను గెలుచుకుంది. ఇదే విభాగంలో లాంగ్‌జంప్‌లో సాన్విక గౌడ్ కాంస్య పతకం సాధించింది. అండర్–12 బాలికల లాంగ్‌జంప్‌లో ఎం. అశ్విని రజతం, అండర్–14 బాలికల 60 మీటర్ల పరుగులో సింధం వజ్ర వరుణవి కాంస్య పతకం కైవసం చేసుకున్నారు.బాలుర అండర్–12 విభాగంలో 300 మీటర్ల పరుగు పందెంలో సీహెచ్ రితేష్ రజతం, సీహెచ్ జీవన్ కాంస్య పతకాలు సాధించారు.విద్యార్థులు క్రీడల్లో సాధించిన విజయాలపై పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు సాధించిన విజయాలు పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

# నేతాజీ నగర్ కాలనీలో దేవీ నవరాత్రుల పూజ కార్యక్రమాలు ప్రారంభం కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి : ప్రతినిధి శ్రవణ్ కుమార్ అక్టోబర్ 11 (పీపుల్స్ న్యూస్)**



నేతాజీ నగర్ కాలనీలో దేవీ నవరాత్రుల పూజ కార్యక్రమాలు ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రులు దుర్గ భవాని అమ్మవారి కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలి వర్షాలు బాగా పడాలి పాడిపంటలు బాగుండాలి అమ్మవారి కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలి అందరూ ఆయురారోగ్యాలు తెలుసుకో సంతోషాలతోటి ఐక్యమత్యంగా జీవించాలి అని అమ్మవారిని వేడుకున్నారు బేరి రామచందర్ యాదవ్. దేవీ నవరాత్రులు మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతోటి అమ్మవారిని కొల్చిన వారికి అమ్మవారు కరుణించి వారి విద్యా రంగాల్లో వ్యాపార రంగాల్లో ఆరోగ్యంగా అమ్మవారు చల్లగా దీవిస్తాది కాబట్టి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించాలని, నిష్ట నియమాలతో అమ్మవారిని పూజించాలని కోరారు కాలనీవాసులు అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, అన్నదొర, సత్తెమ్మ, రాజు, కిషోర్, కృష్ణ, ఆలయ అర్చకులు సందీప్ శర్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు

# గోపాల్‌పేటలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన జగన్మాత..
- 20 వరకు ప్రత్యేక పూజలు



**గోపాల్‌పేట, అక్టోబర్ 11**
గోపాల్‌పేట మండల కేంద్రంలోని చెన్నకేశవ దేవాలయం వద్ద ఐదో ఏడాది దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలి రోజు పూజలను గాజుల కోదండం--జయమ్మ దంపతులు నిర్వహించారు.అక్టోబర్ 11 నుంచి 20 వరకు తొమ్మిది రోజుల పాటు అమ్మవారు నవదుర్గల రూపాల్లో దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అలంకార సేవలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా మామిళ్ల సత్యనారాయణ గౌడ్ విజయం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు**

**ఉప్పల్ : ప్రతినిధి శ్రవణ్ కుమార్, అక్టోబర్ 11 (పీపుల్స్ న్యూస్)**
ఉప్పల్ డిపో ఆర్టీసీ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన మామిళ్ల సత్యనారాయణ గౌడ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం, ఉద్యోగ



భద్రత, మెరుగైన పని పరిస్థితుల కోసం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఎన్నికల్లో విజయం సాధించడం బాధ్యతను మరింత పెంచుతుందని, కార్మికుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని తెలిపారు. మామిళ్ల సత్యనారాయణ గౌడ్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రాజు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ డ్రైవర్‌కే డ్రంక్ అండ్ డ్రైవ్ పాజిటివ్!

- తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు.. రెండు రోజుల్లో 105 కేసులు నమోదు










**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో అక్టోబర్ 11 (పీపుల్స్ న్యూస్)**
అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించి ప్రాణాలు కాపాడాల్సిన అంబులెన్స్ డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో అంబులెన్స్‌లతో పాటు అత్యవసర సేవలకు సంబంధించిన వాహనాలను నడిపే కొందరు కూడా పట్టుబడినట్లు పోలీసులు వెల్లడించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్–1 డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ పరిధిలో ఈ తనిఖీలు చేపట్టారు. అక్టోబర్ 9న 62 కేసులు, 10న మరో 43 కేసులు నమోదు చేయగా, రెండు రోజుల్లో మొత్తం 105 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.

**ప్రాణాలు కాపాడాల్సిన వారే బాధ్యత మరచితే ఎలా?**
అత్యవసర వైద్య చికిత్స అవసరమైన రోగులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చడంలో అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర కీలకం. అలాంటి బాధ్యతాయుతమైన విధుల్లో ఉన్నవారు మద్యం సేవించి వాహనాలు నడపడం రోగుల ప్రాణాలకే కాకుండా, రహదారిపై




ప్రయాణించే ఇతరుల భద్రతకు కూడా తీవ్ర ముప్పుగా మారుతుందని పోలీసులు హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో అప్రమత్తత లోపిస్తే ప్రమాదాలు సంభవించి, అనేక కుటు ంబాలకు తీరని విషాదం మిగిలే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు.**
మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన ట్రాఫిక్ నేరమని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీరింగ్ పట్టుకోవద్దని, ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు."మద్యం మత్తులో స్టీరింగ్ పట్టుకుంటే మీ ప్రాణాలే కాదు.. అమాయకుల ప్రాణాలూ ప్రమాదంలో పడతాయి. ఒక్క క్షణం నిర్లక్ష్యం.. జీవితాంతం తీరని నష్టం. మద్యం తాగితే డ్రైవింగ్ వద్దు.. ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు!" అని పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు కోరారు.

# కొత్త తండాలో దుర్గమ్మ కిరణం జనరల్ స్టోర్ ప్రారంభం



**, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం కొత్త దుబ్బ తండా గ్రామ పరిధిలోని కొత్త తండాలో ఉపసర్పంచ్ భూక్యా లక్ష్మణ్, మౌనిక దంపతులకు చెందిన దుర్గమ్మ కిరణం జనరల్ స్టోర్ నూతనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొని దుకాణ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర సరుకులు స్థానికంగానే అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. దుర్గమ్మ కిరణం జనరల్ స్టోర్ వ్యాపారంలో మంచి గుర్తింపు పొందుతూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేలకు పయ్యావుల ఆదర్శం.. ఉరవకొండ అభివృద్ధి నివేదికపై సీఎం ప్రశంసలు



**అమరావతి, అక్టోబర్ 11:** రాష్ట్రంలోని ఉరవకొండ నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన పుస్తకాన్ని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. ఈ మేరకు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి తోడ్పడిన పలు కార్యక్రమాల గురించి కేశవ్ సీఎంకు వివరించారు. ఉరవకొండకు తాగునీరు సదుపాయం కల్పించడం, హంద్రీ నీవా కాలువను వెడల్పు చేయడం వల్ల జరిగిన లబ్ధి, నియోజకవర్గంలో చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, పల్లెల్లో సిమెంట్ రోడ్లు, నూతన భవనాల మంజూరు వంటి కార్యక్రమాల గురించి ఆయన సీఎంకు వివరించారు. దానితోపాటు.. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామస్థాయిలో వచ్చిన మార్పులను సమగ్రంగా పుస్తకంలో పొందుపరిచినట్లు చెప్పారు. వివిధ శాఖల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసే ఈ పుస్తకం.. నియోజకవర్గానికి ఓ ప్రోగ్రెస్ కార్డులా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. మంత్రి పయ్యావుల కేశవ్‌ను కొనియాడారు. మిగతా ఎమ్మెల్యేలు మంత్రిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి, కూటమి ప్రభుత్వంలో వికాసానికి మధ్య తేడాను వివరించేలా ఎమ్మెల్యేలు ఈ తరహా నివేదికలను, ప్రోగ్రెస్ కార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసి.. నియోజక వర్గ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు ముఖ్యమంత్రికి మంత్రి పయ్యావుల ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీలో బీసీ రిజర్వేషన్లపై జీవో 251 విడుదల

**అమరావతి, అక్టోబరు 11 :**




ఏపీ పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకీలక ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు వర్తించేలా జీవో జారీ చేసింది. బీసీ రిజర్వేషన్ల ఖరారులో ప్రత్యేక కమిషన్ సిఫార్సులకు ఆమోదం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించకూడదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు, ఏపీ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయనుంది. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, డేటా ఆధారంగా పట్టణాల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ణయం తీసుకుంది. ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రొటేషన్ విధానంలో కూటమి సర్కార్ రిజర్వేషన్లను ఖరారు చేసింది. 2021లో అమలు చేసిన రిజర్వేషన్ సర్కిల్ ఆధారంగా తదుపరి రిజర్వేషన్లను వర్తింపజేయనుంది. ఆయా వార్డుల పునర్విభజన జరిగితే వార్డు సభ్యుల రిజర్వేషన్ సర్కిల్ కొత్తగా ప్రారంభించనుంది. రిజర్వేషన్ల అమలుపై తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిపాలన శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ – 251ను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జారీ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక, సిఫార్సుల ఆధారంగానే పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ కోటా ఖరారు చేసినట్లు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్' ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను కేటాయించింది. రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికకు ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసింది. మొదట ఎస్టీ, తర్వాత ఎస్సీ, ఆపై బీసీ ప్రాధాన్యం క్రమంలో స్థానాలను కేటాయించింది. గతంలో ఇచ్చిన 33.33శాతం బీసీ రిజర్వేషన్ల జీఓపై హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొత్త ఉత్తర్వులను మున్సిపల్ శాఖ ఇచ్చింది.

# కూల్చిన చోటే మళ్లీ అక్రమ షెడ్డు నిర్మాణం!

- కొంపల్లి సర్కిల్--56లో టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు
- ముడుపులు ఇచ్చామంటూ నిర్మాణదారుడి వ్యాఖ్యలు.. నిజానిజాలపై విచారణకు డిమాండ్







**కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 11 (పీపుల్స్ న్యూస్)**

కొంపల్లి సర్కిల్--56 పరిధిలోని దూలపల్లి ప్రాంతంలో అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గతంలో కూల్చివేసిన స్థలంలోనే తిరిగి షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తిరిగి షెడ్డు నిర్మిస్తున్న క్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు ఇచ్చామని నిర్మాణదారుడు బహిరంగంగా చెప్పుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు నిజమైతే అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూల్చివేసిన నిర్మాణం మళ్లీ అదే స్థలంలో ఎలా రూపుదిద్దుకుంటోంది? సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఎందుకు చేపట్టడం లేదు? నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? ముడుపుల ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఉన్నతాధికారులు స్పందించాలి. కొంపల్లి సర్కిల్--56 టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణం నిర్ధారణైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు, ముడుపుల ఆరోపణలపైనా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.




# విజయవాడ ఉత్సవ్ 2.0 అభినందనలు తెలుపుతూ ప్రధాని మోదీ లేఖ

**విజయవాడ:** విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలు నేటి నుంచి ఆరంభం కానున్నాయి. ఈ సందర్భంగా విజయవాడ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవితంలో విజయవాడకు ప్రత్యేక స్థానముందని స్పష్టం చేశారు. పవిత్ర కృష్ణా నది, పూజ్యనీయ కన కదుర్గ ఆలయంతో ఈ నగరం గొప్ప వారసత్వానికి నిలయంగా నిలుస్తోందని వివరించారు. విజయవాడ ఉత్సవ్ సంప్రదాయాలను భావితరాలకు అందించడంతోపాటు స్థానిక కళాకా రులు, పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలను కల్పిస్తుందని, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని తెలిపారు. నైపుణ్యాభివృద్ధిపై కూడా ఉత్సవం దృష్టి సారించడం సంతోషకరమన్నారు. అభివృద్ధి చెందిన భారత్ దిశగా పయనిస్తూనే నగరాలు తమ ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును కాపాడుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవ్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమానికి అభినందనలు తెలుపుతూ సీఎం చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం, విజయవాడ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ రాశారు. మోదీ అందించిన అభినందనలు స్ఫూర్తినిచ్చాయి : విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అభినందనలు స్ఫూర్తినిచ్చాయని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తించి, పర్యాటక రంగం, స్థానిక కళాకారులు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా ప్రధాని సందేశం ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. సీఎం

## విశాఖలో 5.83 కిలోల విదేశి బంగారం పట్టివేత.




**అమరావతి :** కేంద్ర డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ సంస్థ విశాఖలో భారీ విదేశి బంగారాన్ని పట్టుకుంది. పక్కా సమాచారం కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తుండగా జాతీయ రహదారిపై నిఘా ఉంచిన డీఆర్ఐ అధికారులు కారును ఛేజ్ చేసి పట్టుకున్నారు. కారులో రూ. 8.98 కోట్ల విలువైన 5.83 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కారు ముందు ప్రయాణికుడి సీటు కింద కాళ్లు ఉంచే ప్రదేశంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రహస్య అరను అధికారులు గుర్తించారు. అందులో మూడు ప్యాకెట్లలో దాచిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దు మీదుగా ఈ బంగారాన్ని అక్రమంగా భారత్‌లోకి తీసుకొచ్చి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో డీఆర్ఐ అధికారులు అలెర్టు అయ్యారు. ఈ కేసులో అరెస్టయిన నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, వారిని కస్టడీకి తరలించాలని కోర్టు ఆదేశించింది.

# తెరపైకి దస్తగిరికి బెదిరింపుల కేసు - విచారణాధికారిని మార్చిన ప్రభుత్వం



**కడప :** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని కడప జైలులో బెదిరించిన కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఇప్పటికే పలు మార్లు దర్యాప్తు సాగిన ఈ కేసు విచారణ బాధ్యతలను మరో అధికారికి అప్ప గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జైళ్ల శాఖ కడప రేంజ్ డీఐజీ రాజేశ్వరరావు ఈ కేసు దర్యాప్తు చేపట్టనున్నారు. వివేకా హత్య కేసులో నిందితుడు, అప్రూవర్ షేక్ దస్తగిరిని 2023 అక్టోబరు 31న ఓ కేసులో కడప కేంద్ర కారా గారానికి రిమాండ్ నిమిత్తం తరలించారు. తర్వాత నవంబరు 28వ తేదీన అధికారులు జైల్లో వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డి, మరి కొందరు వైద్యులను జైలుకు రప్పించారు. ఈ సందర్భంగా జైల్లో ఎస్ఎస్ఆర్ బ్యారె క్‌లో ఉన్న దస్తగిరిని చైతన్యరెడ్డి ప్రలోభపెట్టి, డబ్బు ఆశచూపి బెదిరించినట్లు గతేడాది ఫిబ్రవరిలో కడప రిమ్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం : ఈ ఘటనపై లోతుగా విచారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఆగస్టులో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేతృత్వంలో కమిటీ వేసింది. పలుమార్లు ఈ కమిటీ విచారణ చేపట్టింది. దస్తగిరి జైల్లో ఉన్న సమయంలోనే టీడీపీ నేత బీటెక్ రవి కూడా ఓ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. చైతన్యరెడ్డి దస్తగిరి బ్యారెక్‌లోకి వెళ్లడం తాను చూశానని ఆయన గతంలోనే వాంగ్మూలం ఇచ్చారు. వైద్య శిబిరం ముసుగులో చైతన్యరెడ్డిని కారాగారం లోపలికి అనుమతించి విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని, నిబంధనలు ఉల్లంఘిం చారని, భద్రతా చర్యలు పాటించడంలో విఫల మయ్యారని పేర్కొంటూ అప్పటి కడప జైలు సూపరింటెండెంట్ ఐఎన్‌హెచ్ ప్రకాశ్, డిప్యూటీ సూపరింటెండెంట్ కె. జవహర్‌బాబు, డీసీఎస్? డాక్టర్ జి. పుష్పలతపై రాష్ట్ర ప్రభుత్వం అభియో గాలు మోపింది. వీరిపై క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. దస్తగిరిని జైల్లో బెదిరించిన ఘటనలో గతేడాది కోస్తాంధ్ర ప్రాంత జైళ్ల శాఖ డీఐజీ ఎం.వి. రవికిరణ్‌ను తొలుత విచారణాధికారిగా నియమించింది. ఆయనను మార్చాలని అభియోగాలు ఎదుర్కొంటున్న అధికారులు విన్నవించడంతో రవికిరణ్‌ను ప్రభుత్వం తప్పించింది. ఇప్పుడా బాధ్యతలను జైళ్లశాఖ డీఐజీ రాజేశ్వరరావుకు అప్పగించింది.

# పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు.. కీలక ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సర్కార్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కూటమి ప్రభుత్వం నూతన మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించే మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూ డదని ఈ జీవోలో స్పష్టంగా పేర్కొంది. సుప్రీంకోర్టు, ఏపీ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా ఈ నిబంధనను తప్పనిసరి చేసింది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో ఎంఎస్ నంబర్–251ను విడుదల చేశారు. రిజర్వేషన్ల ఖరారు కోసం సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్' విధానాన్ని ప్రభుత్వం కచ్చితంగా పాటించింది. దీని కోసం గతంలో ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన సిఫార్సులకు ఆమోదం తెలిపింది. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ డేటా ఆధారంగా పట్టణ ప్రాంతాల్లో బీసీల జనాభాను గుర్తించి, వారి రాజకీయ




ప్రాతినిధ్యం కోసం ఈ రిజర్వేషన్లను కేటాయించినట్లు ప్రభుత్వం వివరించింది. రిజర్వేషన్ల కేటాయింపులో మొ దట ఎస్టీలకు, ఆ తర్వాత ఎస్సీలకు, చివరగా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానా లకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు వర్తింపజేయనున్నారు. 2021లో అమలు చేసిన రిజర్వేషన్ సర్కిల్‌ను ఆధారంగా తీసుకుని తదుపరి రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆదేశించారు. అయితే, పునర్విభజన జరిగిన వార్డులలో మాత్రం రిజర్వేషన్ల సైకిల్ కొత్తగా ప్రారంభమవుతుందని జీవోలో పేర్కొన్నారు. గతంలో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోను హైకోర్టు నిలిపివేసిన నేపథ్యంలో, న్యాయపరమైన చిక్కులు లేకుండా తాజా ఉత్తర్వులు జారీ

## తొలి ఫ్లీట్ సపోర్ట్ షిప్ ప్రారంభం.



**విశాఖపట్నం, అక్టోబర్ 06:** హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ తొలి ఫ్లీట్ సపోర్ట్ షిప్() ప్రారంభం స్వదేశీ నౌకా నిర్మాణ రంగంలో కీలక మైలురాయి అని రోడ్లు, భవనాలు, పెట్టుబడుల శాఖల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభివర్ణించారు. మంగళవారం విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో తొలి ఫ్లీట్ సపోర్ట్ షిప్ సూర్యగా నామకరణం చేసిన శిలాఫలకాన్ని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త స్లిప్‌వే ప్రారంభం, 5వ ఫ్లీట్ సపోర్ట్ షిప్ నిర్మాణానికి కీల్ లేయింగ్.. హెచ్ఎస్ఎల్ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమన్వయంతో మౌలిక సదుపాయాల అభివృద్ధితో విశాఖ ప్రధాన నౌకాయాన, పారిశ్రామిక కేంద్రంగా బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హెచ్ఎస్ఎల్ వృద్ధితో మీపీజులు, స్థానిక పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నైపుణ్యం కలిగిన యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆకాంక్షించారు.

# ‘ఇతర దేశాల్లో జరిగే ఆందోళనలపైనా ఇలాగే దృష్టి సారించాలి’- ఐరాస వ్యాఖ్యలకు భారత్ కౌంటర్

**న్యూ ఢిల్లీ :** దిల్లీలోని ఆందోళనలపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల హైకమిషనర్ కార్యాలయం చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇవి తమ అంతర్గత వ్యవహారాల్లో అనవసరంగా జోక్యం చేసుకోవడమేనని మండిపడింది. భారత్‌లో శాంతియుత నిరసనలు తెలిపే హక్కు రాజ్యాంగబద్ధంగా ఉందని, అయితే ప్రజా భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా సహేతుకమైన ఆంక్షలకు లోబడి ఆ హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. ప్రపంచంలోని ఇతర దేశాల్లో జరిగే ఆందోళనలపైనా ఐరాస ఇలాగే దృష్టి సారించాలని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ వేదికగా చురకలంటించింది. అప్పుడే నిష్పాక్షికంగా వ్యవహరించాలనే తమ సంస్థ నిబంధనలకు కట్టుబడినట్లు అవుతుందని హితవు పలికింది.ఆ ఆందోళనలు అసంబద్ధంఎైనవి : భారత్“భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ శాంతియుత నిరసనలు తెలిపే హక్కు భారత రాజ్యాంగం



కల్పించింది. పటిష్టమైన సంస్థలు, స్వతంత్ర న్యాయవ్యవస్థ, స్వేచ్ఛాయుత మీడియా ద్వారా రాజ్యాంగ పరిరక్షణ జరుగుతోంది. ప్రతి ప్రజాస్వామ్య దేశంలో మాదిరిగానే భారత పౌరులు ప్రజా భద్రత దృష్ట్యా సహేతుకమైన పరిమితులకు లోబడి ఈ హక్కును వినియోగించుకుంటారు. భారతీయ అధికారులు తమ వంతుగా చట్టానికి అనుగుణంగా వ్యవహరిస్తారు. ఏవైనా ఫిర్యాదుల పరిష్కారం కోసం దేశ న్యాయస్థానాలు అందరికీ అందుబాటులో ఉంటాయి. దిల్లీ నిర్బంధాలపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం ఆందోళనలు అసంబద్ధమైనవి. భారతదేశ అంతర్గత వ్యవహారాలలో అనవసరమైన జోక్యంగా పరిగణిస్తాం.” అని భారత్ పేర్కొంది. మరోవైపు, ఐక్యరాజ్యసమితి మానవహక్కుల హైకమిషనర్ కార్యాలయం చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ సైతం ఇటువంటి ప్రకటనే చేసింది. “దిల్లీ నిరసనలపై ఓహెచ్‌సీహెచ్‌ఆర్ ఆందోళనలు అనవసరమైనవి. వీటిని భారత అంతర్గత వ్యవహారాలలో ఆమోదయోగ్యం కాని జోక్యంగా పరిగణిస్తాం. సమస్యల వైఖరుల విషయంలో ఓహెచ్‌సీహెచ్‌ఆర్ అత్యంత పక్షపాత ధోరణిని అవలంబిస్తోంది. మా పొరుగు ప్రాంతంలో (పాక్‌నుద్దేశించి) నిరసనకారులపై జరిగిన హింసాత్మక దాడులపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. వాస్తవానికి ఐరాస కేంద్ర కార్యాలయం ఉన్న పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలపై కూడా ఎప్పుడూ స్పందించలేదు. ఇటువంటి ద్వంద్వ ప్రమాణాలు ఐక్యరాజ్యసమితి మానవహక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రతిష్ట, విశ్వసనీయతను దెబ్బతీస్తాయి. అంతేకాకుండా బహుపాక్షికవాదంపై విశ్వాసం సన్నగిల్లడానికి దోహదపడతాయి.” అని ప్రకటనలో పేర్కొంది.దిల్లీ దిగ్బంధనాలపై ఐరాస ఆందోళనశనివారం దిల్లీలో జరిగిన భారీ నిరసనల సందర్భంగా పెద్ద ఎత్తున అరెస్టులు జరగడంపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల హైకమిషనర్ కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, ఏకపక్షంగా నిర్బంధించిన వారిని తక్షణమే విడుదల చేయాలని భారత్‌ను కోరింది. నిరసనకారులతో వ్యవహరించడంలో సంయమనం పాటించాలని సూచించింది. చూడాలని పిలుపునిచ్చింది. నిరసనకారుల ఆందోళనలను పరిష్కరించడానికి వారితో చర్చలు జరపాలని ఐక్యరాజ్యసమితి ల హైకమిషనర్ కార్యాలయం భారత్‌ను కోరింది.

# మీరు ప్రపంచానికి హీరో.. స్మిత్‌కు ఇజ్రాయెల్ అధ్యక్షుడి లేఖ

**దుబాయ్:** ఫ్లైదుబాయ్ ఉదంతంలో విమానప్రయాణికులను కాపాడిన హీరో పైలట్ స్మిత్ మచ్చార్‌పై ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ ప్రశంసల వర్షం కురిపించారు. అసమాన ధైర్యసాహసాలు కనబరిచిన వారికి ఇచ్చే అత్యున్నత పౌర పురస్కారం ఇజ్రాయెల్ ప్రెసిడెన్షియల్ అవార్డును తీసుకునేందుకు తమ దేశానికి రావాలని ఆహ్వానించారు. భారత్, ఇజ్రాయెల్‌లతో పాటు యావత్ మానవాళికి స్మిత్ ఒక హీరో అని కొనియాడారు. స్మిత్‌కు స్వాగతం పలికేందుకు తాను



ఉత్సుకతతో ఉన్నానని చెప్పారు. తమ దేశ ప్రజల తరఫున అత్యున్నత పౌర పురస్కారాన్ని స్మిత్‌కు ఇచ్చే సందర్భం తనకు నిజంగా గర్వకారణమవుతుందని చెప్పారు. తన లేఖను స్మిత్ చదువుతున్న ఫొటోను కూడా ఆయన షేర్ చేశారు.ఫ్లైదుబాయ్ విమాన ప్రమాదాన్ని తప్పించేందుకు అసాధారణ ధైర్యసాహసాలను ప్రదర్శించిన స్మిత్‌కు తమ దేశ ప్రజల తరఫున ధన్యవాదాలు చెబుతున్నానని ఇజ్రాయెల్ అధ్యక్షుడు పేర్కొన్నారు. నాటి ఘటన గుర్తు చేసుకుంటే ఉత్కంఠ కలుగుతోందని, ఏ థ్రిల్లర్ సినిమాకూ తీసిపోని ఉదంతమని పేర్కొన్నారు. ప్రాణాల కోసం పోరాడుతూ కూడా ఇతరులను కాపాడే సమయంలో స్మిత్ ఎదుర్కొన్న భావోద్వేగాన్ని తాను అర్థం చేసుకున్నానని కూడా ఆయన వ్యాఖ్యానించారు. కోపైలట్ దాడిలో గాయపడి దుబాయ్ ఆసుపత్రిలో చేరిన కెప్టెన్ స్మిత్ ప్రస్తుతం మెల్లగా కోలుకుంటున్న విషయం తెలిసిందే. గాయాల కారణంగా ఆయనకు బ్రెయిన్ సర్జరీ కూడా చేయాల్సి వచ్చింది. స్మిత్ త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్టు కూడా ఇజ్రాయెల్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

# ఆ విమానం దగ్గరకు కూడా మమ్మల్ని అనుమతించలేదు

**న్యూ ఢిల్లీ :**భారత్ వేదికగా ప్రస్తుతం తరంగ్ శక్తి యుద్ధ విన్యాసాలు జరుగుతున్నాయి. జోధ్‌పూర్‌లో జరుగుతున్న (రాజస్థాన్) ఈ విన్యాసాల్లో అమెరికా తొలిసారిగా తన ఎఫ్-35 యుద్ధ విమానాలను ప్రదర్శిస్తోంది. ఈ నేపథ్యంలో భారత వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎఫ్-35 విమానాన్ని దగ్గరి నుంచి చూసేందుకు అమెరికా అనుమతించలేదని సరదాగా చురకలు అంటించారు. ఓ పత్రికా సమావేశం లో ఆయన ఈ కామెంట్స్ చేశారు. ఎఫ్-35 విమానాలను అమెరికా భారత్‌కు విక్రయించేం దుకు అంగీకరించిందా? అన్న ప్రశ్నకు ఆయన ఇలా చురకలంటిం చారు.‘అసలు వాళ్లు మమల్ని ఎఫ్-35 దగ్గరకు కూడా వెళ్లనీయలేదు. మీరేమో ఎఫ్ -35 విక్ర యాల గురించి మాట్లాడుతున్నారు’ అంటూ చురకలు అంటించారు. యూఎస్ పసిఫిక్ ఎయిర్ ఫోర్స్ కమాండర్ జనరల్ కెవిన్ ష్నైడర్ సమక్షంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఎఫ్-35 కాక్‌పిట్‌ను



చూసే అవకాశం కూడా లేదని అన్నారు. అయితే, గగనతల విన్యాసాల సం దర్భంగా ఎఫ్-35కి సమీపంలో భారత విమానాలు వెళ్లేందుకు మాత్రం అనుమతిం చారని చెప్పారు. దేశభద్రతకు కీలకమైన సాంకేతికతలను దేశాలు ఇలాగే కాపాడుకుంటాయని కూడా భారత వాయుసేనాధిపతి చెప్పారు.ఈ కామెంట్స్‌పై యూఎస్ కమాండర్ జనరల్ ష్నైడర్ కూడా స్పందించారు. ఎఫ్-35పై తన పరిధిలో లేవని స్పష్టం చేశారు.

# నిర్ణీత ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాల ఆధారంగా జరిగిన మూల్యాంకనంలో ఈ ఆలయం 114 పాయింట్లకు గాను 103 పాయింట్లను సాధించింది.

**అయోధ్య :**రామమందిర ప్రసాదానికి అరుదైన గుర్తింపు దక్కింది. రామ్ లల్లాకు సమర్పించే ‘భోగ్ ప్రసాద్’ స్వచ్ఛత, ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ ధ్రువీకరించింది. ఈ మేరకు శ్రీ రామ జన్మభూమి ఆలయానికి అధికారికంగా ‘ఈట్ రైట్ ప్లేస్ ఆఫ్ వర్షిప్- భోగ్’ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసింది. నిర్ణీత ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాల ఆధారంగా జరిగిన మూల్యాంకనంలో ఈ ఆలయం 114 పాయింట్లకు గాను 103 రేటింగ్? సాధించింది.జరిగిన ధ్రువీకరణ పత్రం ప్రదానోత్సవం కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజిత్ పున్హానీ తన బృందంతో కలిసి అయోధ్యను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవుడికి సమర్పించే ‘భోగ్’ ఆహారం మాత్రమే కాదని, అది మన గాఢమైన విశ్వాసానికి, గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు పూర్తిగా సురక్షితమైన, అత్యుత్తమ నాణ్యత గల ప్రసాదం అందేలా చూడటం మనందరి సామూహిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఆలయానికి ఈ



ధ్రువీకరణ పత్రాన్ని అందించేందుకు మొత్తం 47 కఠినమైన ప్రమాణాల ఆధారంగా మూల్యాంకనం నిర్వహించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ మేనేజర్ అనన్య పాండే తెలిపారు.నాలుగు దశల్లో పరిశీలనఈ ధ్రువీకరణ ప్రక్రియలో ఆలయ వంటగది, ఆహార నిల్వ పరిస్థితులు, పరిశుభ్రత, ప్రసాదం తయారీ విధానంపై క్షుణ్ణమైన పరిశీలన జరిగింది. అదనంగా ఆహారాన్ని నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా అందించారు. ఈ ధ్రువీకరణ పత్రం పొందాలంటే చెల్లుబాటు అయ్యే లైసెన్స్, అధీకృత ఆడిటర్ ద్వారా తనిఖీ చేయించుకోవడం, ఆహార భద్రత శిక్షణను పూర్తి చేయడం వంటి దశలు ఉంటాయి. 100 నుంచి 114 పాయింట్ల మధ్య స్కోర్ సాధించిన ప్రార్థనా స్థలాలు లేదా మందిరాలు మాత్రమే ‘అతివిశిష్ట’ విభాగంలో అర్హత సాధిస్తాయి. ఈ ధ్రువీకరణ పత్రం రెండేళ్లపాటు చెల్లుబాటు అవుతుంది. ఈ కాలంలో క్రమం తప్పకుండా ఆడిట్‌లు నిర్వహిస్తారు.15 రోజులకొకసారి టెస్ట్‌నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా చూసేందుకు, శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం, అంతర్గత ఆడిట్ బృందం నిర్దిష్ట చెక్‌లిస్ట్ ఆధారంగా ప్రతి పక్షం రోజులకు ఒకసారి ఆహార భద్రత, నాణ్యత, పరిశుభ్రతను సమీక్షిస్తుంది. ఈ సందర్భంగా శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పి. గోవింద్ దేవ్ గిరి మాట్లాడుతూ, స్వచ్ఛతకు దైవదని, అందుకే దాని పాల్గొన్నారు.‘భోగ్’ ధ్రువీకరణలో విభిన్న కేటగిరీలుఎఫ్ఎస్ఎస్ఏఐ ఈ పథకం కింద సాధించిన రేటింగ్? అనుగుణంగా సంస్థలను విభిన్న కేటగిరీలుగా వర్గీకరిస్తారు. దీని ప్రకారం 100- 114 స్కోరు సాధించినవి ‘అతివిశిష్ట’ కేటగిరీలోకి, 91-99 స్కోరు సాధించినవి ‘సంతోష్జనన్’ (సంతృప్తికరమైన) కేటగిరీ కిందకు వస్తాయి. కాగా, 77-90 స్కోరు సాధించిన ప్రార్థనా స్థలాలు లోపాలను మెరుగుపరుచుకుని తిరిగి కొత్తగా ఆడిట్‌కు పంపించాల్సి ఉంటుంది. 77 కంటే తక్కువ స్కోరు వస్తే మొదటి నుంచి తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పరీక్షలో 103 సాధించిన రామమందిరం టాప్ రేటింగ్?గా నిలిచింది.

# మోదీ, అమిత్ షా దేశంలో అరాచక పరిస్థితులను సృష్టిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఓట్ల చోరీ చేసేందుకు వీలుగా ఎన్నికల సంఘం (ఈసీ) స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించింది. మోదీ, షా కలిసి దేశంలో ప్రజాస్వామ్య నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించింది. దేశంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని విమర్శించింది. నిరసన కారులను అణచివేయడానికి దిల్లీలో ఏకంగా సుమారు 32,000 మంది పోలీసులను మోహరించారంటేనే, మోదీ ప్రభుత్వంలో ఎంతటి భయం దాగి ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేసింది. ఆదివారం బెంగళూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర ఆరోపణలు చేశారు.‘ఈసీ వ్యవహారంపై సీజేఐకు లేఖ రాశాం’ఈసీ నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల వ్యక్తం చేసిన అభ్యంతరాలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు




మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సీజేఐకు లేఖ రాసినట్లు వివరించారు. సోమవారం సాయంత్రం రాహుల్ గాంధీ సహా ఇతర కీలక నేతలతో కలిసి సీజేఐను కలవనున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడించారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. “ఎన్నికల సంఘం స్వతంత్ర రాజ్యాంగబద్ధమైన సంస్థ స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలదు. అయినప్పటికీ, మిగిలిన ఇద్దరు కమిషనర్లను జ్ఞానేశ్ కుమార్ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోనివ్వడం లేదు. అంతేకాదు, ఎన్నికల సంఘంలో జరుగుతున్న అవకతవకల గురించి మిగిలిన ఇద్దరు ఈసీ కమిషనర్లు బహిర్గతం చేశారు. కానీ, అందుకు సంబంధించి కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదంతా అధికార పార్టీకి ఎన్నికల్లో లబ్ధి చేకూర్చేందుకు ఆ సంస్థను దెబ్బతీస్తున్నారు.”- మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు‘ఆ రక్షణ కేవలం సీఈసీ మాత్రమే ఎందుకు కల్పించారు’2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని మల్లిఖార్జున ఖర్గే తప్పుపట్టారు. ఈ చట్టం ద్వారా భారత రాష్ట్రపతికి గానీ, ప్రధాన న్యాయమూర్తికి గానీ, లేని వినూత్నమైన మినహాయింపులను, రక్షణ లను కేవలం ఒక్క చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు మాత్రమే ఎందుకు కల్పించారని ప్రశ్నించారు. సీఈసీ చేసే తప్పులకు జీవితాంతం ఎలాంటి శిక్షలు లేకుండా మినహాయింపు ఇవ్వడం వెనుక పెద్ద కుట్ర అని ఆరోపించారు. ఈవీఎంలు, ఓట్ల దొంగతనం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్ర అని అన్నారు.కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనలకు సంబంధించి జరిగిన అరెస్టులపై శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు ప్రజాస్వామ్యం కోసం జరుగుతున్న ఒక విస్తృత ఉద్యమంగా అభివర్ణించారు. ప్రభుత్వం అసమ్మతిని అణచివేస్తోందని ఆరోపించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో సంజయ్? రౌత్ మాట్లాడారు.“ఈ సమస్య కేవలం సీజేపీకి మాత్రమే పరిమితం కాదు. ఇది విద్యార్థులు, విద్యార్థులు వీధుల్లోకి వచ్చినప్పుడే దానిని విప్లవం అంటారు. హిట్లర్ తన చివరి రోజుల్లో జర్మనీలో ఇదే విధంగా ప్రవర్తించాడు. నిరసనను అణచివేయడం. ప్రతిపక్షాన్ని అరెస్టు చేయడం. ప్రజలను ఇళ్లలోనే బంధించడం వంటివి చేశాడు. అయినప్పటికీ ఆందోళనలు ఆగలేదు. ఇప్పుడూ అంతే మాజీ ముఖ్యమంత్రులు, పార్లమెంట్ సభ్యులను నిర్బంధిస్తున్నారు. దేశంలో నిర్బంధం, పోలీసు పాలన కొనసాగుతోంది. దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి నెలకొంది.”

# ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి.

**ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ సమస్యలు ఉంటే తప్ప, మిగతా అన్ని చోట్లా ఏర్పాటు చేసిన బారికేడ్లను సమీక్షించి తొలగించాలని అధికారులను ఆదేశించింది. మెట్రో, రైల్వే సేవలను యథాతథంగా కొనసాగించాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప వాటిని నిలిపివేయరాదని నేడు జరిగిన ప్రత్యేక విచారణలో స్పష్టం



చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించిన డిమాండ్లతో ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికారులు భారీ ఆంక్షలు విధించారు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారులను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది.ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ప్రజలు, వాహనాల స్వేచ్ఛాయుత రాకపోకలకు అనుమతించాలని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం కాకుండా ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించరాదని తేల్చి చెప్పింది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన చోట మినహా, శాంతియుతంగా సమావేశమయ్యే వారిని అక్రమంగా నిర్బంధించకూడదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

# మణిపూర్‌లో కొనసాగుతున్న హింస.. ఐదుగురు మృతి, పలు ఇళ్లకు నిప్పు

**ఇంఫాల్:** బీజేపీ పాలిత మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కామ్‌జోంగ్, ఉఖ్రుల్ జిల్లాల్లో జరిగిన కాల్పుల్లో ఐదుగురు మరణించారు. అలాగే చస్సాద్‌లో 10 ఇళ్లు, 20 షాపులు దగ్ధమయ్యాయి. మణిపూర్‌లోని నాగా, కుకీ-జో తెగల మధ్య ఇటీవల మళ్లీ హింస చెలరేగింది. కామ్‌జోంగ్ జిల్లాలోని చస్సాద్



ప్రాంతంలో సాయుధ వ్యక్తులు జరిపిన కాల్పుల్లో 23 ఏళ్ల మైఖేల్ న్గామ్మిన్‌లెన్ హాకిప్ మరణించాడు. ఉఖ్రుల్ జిల్లాలోని టీఎం కసోమ్ సమీపంలోని యావోలెన్ వద్ద 40 ఏళ్ల సందీప్ రాయ్ వాహనంపై సాయుధులు కాల్పుల్లో జరుపగా చనిపోయాడు. చస్సాద్‌లో శుక్రవారం రాత్రి సుమారు 9:40 గంటలకు బుల్లెట్ గాయాలతో ఐదుగురు పిల్లల తల్లి, కుకీ తెగకు చెందిన డోమ్‌ఖోనీ టౌతాంగ్ హత్య జరిగిన కొద్ది రోజులకే ఈ రెండు మరణాలు సంభవించాయి.కాగా, కామ్‌జాంగ్ జిల్లాలోని మణిపూర్-మయన్మార్ సరిహద్దులోని నింగ్‌చౌ గ్రామంలో శనివారం ఉదయం సాయుధులైన వ్యక్తులు ఇద్దరు నాగా గ్రామస్థులను తుపాకీతో కాల్చి చంపారు. మృతులను 35 ఏళ్ల న్గాచాన్సో నింగ్‌షెన్, 48 ఏళ్ల లీషిషన్ లీషాడాంగ్‌గా గుర్తించారు. దీంతో మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండలో మరణించిన వారి సంఖ్య ఐదుకు చేరింది. వీరిలో నలుగురు కామ్‌జాంగ్ జిల్లాలో, ఒకరు పొరుగున ఉన్న ఉఖ్రుల్ జిల్లాలో మరణించారు.మరోవైపు శనివారం ఉదయం చస్సాద్, పరిసర ప్రాంతాల్లో కనీసం 10 ఇళ్లు, 20 షాపులకు దుండగులు

# విపక్షాల ‘సేవ్ డెమొక్రసీ’ పాదయాత్ర- సీఈసీ రాజీనామాకు డిమాండ్- రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు

**న్యూ ఢిల్లీ :** ఓటు చోరీ అంశం, సీఈసీ ఏకపక్ష నిర్ణయాలపై రగులుతున్న విపక్షాలు ఈసీ ముట్టడికి దిగాయి. సేవ్ డెమోక్రసీ పేరుతో పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్ వరకు విపక్ష ఎంపీలు భారీ పాదయాత్ర చేపట్టారు. ా×= పేరుతో ఏకంగా 13 కోట్ల ఓట్లను గల్లంతు చేశారని ఆరోపిస్తున్న విపక్షాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, జైరాం రమేశ్ సహా పలువురు విపక్ష నేతలు పాల్గొన్నారు. చేతుల్లో భారీ బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ దూసుకెళ్లారు. నీతి ఆయోగ్ ఆఫీస్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే బైఠాయించారు.ా×= పేరుతో దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఇది భారత రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద మోసమని ఇండీ కూటమి నేతలు మండిపడుతున్నారు. ఫామ్-6 మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించిందంటూ సెప్టెంబర్ 26న ఎన్నికల సంఘం




తప్పుదోవ పట్టించిందని సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్ ఆరోపించారు. సీఈసీ కాస్త చీటింగ్ ఎలక్షన్ కమిషనర్‌గా మారిపోయారని విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. తక్షణమే ఎస్ఐఆర్‌ను రద్దు చేసి, తొలగించిన ఓటర్లందరినీ తిరిగి జాబితాలో చేర్చాలని విపక్షాలు డిమాండ్ చేశారు.విపక్ష ఎంపీల ర్యాలీ నేపథ్యంలో దిల్లీలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్‌కు వెళ్లే మార్గాలన్నింటినీ పోలీసుల అధీనంలోకి తీసుకుని, బ్యారికేడ్లు పెట్టి ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈసీ కార్యాలయం, మంత్రుల నివాసాల వద్ద పారామిలిటరీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను సైతం నిలిపివేశారు.

# శక్తి మాసంగా ఆశ్వయుజానికి పేరెలా వచ్చింది శక్తి ఆరాధనకు ఈ నెల ఎందుకు అంత ప్రత్యేకమో తెలుసా?





తెలుగు మాసాల్లో ఏడో మాసం ఆశ్వయుజ మాసం. శక్తి ఆరాధనకు ఇది ప్రధానమైన మాసం. అందుకే ఈ ఆశ్వయుజ మాసం శక్తి మాసంగా పేరొందింది. దేవీనవరాత్రుల నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాల వరకు ఎన్నో విశేషాల సమాహారం ఈ ఆశ్వయుజం.

ఆశ్వయుజ మాసం విశిష్టత

ఆశ్వయుజ మాసం ప్రారంభం నుంచి శరదృతువు ఆరంభం అవుతుంది. ఈ ఋతువులో చంద్రుడు భూమికి అత్యంత సమీపంగా ఉండడం వల్ల వెన్నెల చల్లగా, ప్రకాశవంతంగా, తెల్లటి పూలలా వెలుగునిస్తుంది. ఆకాశంలో మేఘాలు దూది పింజల్లా కనిపిస్తాయి. ప్రకృతి మొత్తం పచ్చదనంతో నిండి ఉంటుంది. అందమైన, ఆహ్లాదకరమైన ఈ రుతువులో వచ్చే శరన్నవరాత్రులు ఆధ్యాత్మిక సంస్కృతిలో ఎంతో ప్రత్యేకమైనవి. ఈ ఋతువులో వచ్చే ఆశ్వయుజ మాసం విశిష్టత గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

### స్త్రీ పురుష రూపాత్మకం కాలం

తెలుగు పంచాంగం ప్రకారం, ఈ కాలాన్ని స్త్రీ పురుష రూపాత్మకం అంటారు. ఒక ఏడాది ఆరంభంలో చైత్రం, వైశాఖం, జ్యేష్ఠం, ఆషాడం, శ్రావణం, భాద్రపదం మాసాలు వచ్చే మొదటి ఆరు నెలల పురుష రూపాత్మకం అయితే ఏడాది ద్వితీయంలో ఆశ్వయుజం, కార్తీకం, మార్గశిరం, పుష్యం, మాఘం, ఫాల్గుణం వచ్చే కాలం స్త్రీ రూపాత్మకంగా భావిస్తారు. ఈ భాగంలో తొలి నెల ఆశ్వయుజం! అందుకే ఈ మాసం అమ్మవారి ఉపాసనకు చాలా ప్రత్యేకం.

### శక్తి మాసం

తెలుగు పంచాంగం ప్రకారం ఆశ్వయుజ మాసం ఏడో మాసం. ఈ మాసంలో పౌర్ణమి నాడు చంద్రుడు అశ్విని నక్షత్రంతో కలిసి ఉండడం వల్ల ఈ మాసానికి "ఆశ్వయుజ మాసం" అని పేరు వచ్చింది. శక్తి ఆరాధనకు ప్రధానమైన మాసం. అందుకే ఈ నెలను 'శక్తి మాసం' అని కూడా పిలుస్తారు. ఇక ఈ మాసంలో వచ్చే మరిన్ని విశేషాలు చూద్దాం.

### తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు

కలియుగ దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ మాసంలోనే అత్యంత వైభవంగా జరుగుతాయి.

### శరన్నవరాత్రులు

ఆశ్వయుజ మాసం ప్రారంభంలో వచ్చే పాడ్యమి నుంచి నవమి వరకు తొమ్మిది రోజుల పాటు దుర్గాదేవిని, శక్తి స్వరూపిణిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారిని పూజిస్తే సంవత్సరమంతా పూజించిన ఫలితం దక్కుతుందని విశ్వాసం. ఈ రోజు నుంచే తెలంగాణాలో బతుకమ్మ సంబరాలు కూడా మొదలవుతాయి. నవరాత్రుల్లో వచ్చే మూలా నక్షత్రం రోజు చేసే సరస్వతి దేవి పూజతో విద్య, వాక్పటుత్వం, జ్ఞానసిద్ధి కలుగుతుందని విశ్వాసం. దేవి నవరాత్రులలో సువాసిని పూజ, కుమారి పూజ కూడా విశేషంగా చేస్తారు.

### ఒకేరోజు మూడు విశేషాలు

దుర్గాష్టమి రోజు దుర్గాదేవి ఆరాధన, సద్దుల బతుకమ్మ పండుగ విశేషంగా చేస్తారు. ఈ రోజు దుర్గాదేవిని మహాదుర్గగా ఆరాధిస్తారు. ఇదే రోజు తులా సంక్రమణం కూడా కావడం విశేషం.

### మహర్నవమి

నవరాత్రులలో తొమ్మిదో రోజు మహర్నవమి పర్వదినం ఈ రోజు దుర్గాదేవి మహిషాసుర మర్ధినిగా దర్శనమిస్తుంది.

### విజయదశమి

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయ దశమి నాడు దసరా పండుగను జరుపుకుంటారు. ఈ రోజు జమ్మి చెట్టును పూజించడం, శమీ వృక్షానికి ప్రదక్షిణ చేయడం, బంధుమిత్రులు ఒకరికొకరు జమ్మి ఆకులు ఇచ్చి పుచ్చుకోవడం అనాదిగా వస్తున్న

# తిరుమల బ్రహ్మోత్సవాలకు వెయ్యేళ్ల చరిత్ర! బ్రహ్మదేవుడు ప్రారంభించిన ఉత్సవాల వెనుక ఎన్నో ఆసక్తికర విశేషాలు!

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అతి ప్రాచీన చరిత్ర ఉంది. ఈ బ్రహ్మోత్సవ వైభవం కన్యామాసంలో జరుగుతుంది. ఇవి బ్రహ్మదేవుడు ప్రారంభించిన బ్రహ్మోత్సవాలు. ఈ బ్రహ్మోత్సవాలు 10వ శతాబ్దంలోనే ప్రారంభమైయ్యాయి. సంగమ తుళువ వంశీయుల కాలంలో బ్రహ్మోత్సవ వైభవం స్వర్ణయుగంగా ప్రసిద్ధి చెందింది.



### కైవల్య దాయకం బ్రహ్మోత్సవ వైభవం

ఆనందనిలయంలో అర్చామూర్తిగా, మూలమూర్తిగా కొలువైన భగవంతుడు పర్వదినాల్లో ఉత్సవమూర్తిగా తిరు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తాడు. తిరుమలేశుని బ్రహ్మోత్సవాల్లో జరిగే వాహన సేవలు నయనానందకరమే కాదు కైవల్య దాయకం కూడా!

### ఉత్సవాల దేవుడు

ఏడుకొండలపై వెలసిన శ్రీ వేంకటేశ్వరుడు ఉత్సవాల దేవుడు. ఈ కోనేటిరాయుడు కొలువైన ఆనందనిలయం నిత్యకల్యాణం పచ్చతోరణం. అంతటి భువనైక మోహనుడి బ్రహ్మోత్సవాలను తిలకించడం పూర్వ పుణ్యఫలమని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. తిరుమల పుర వీధుల్లో ఆ శ్రీనివాసునికి జరిగే వాహన సేవల్లో పాల్గొన్న వారి జన్మలు పునీతమవుతాయి. మూలవిరాట్టుగా గర్భాలయంలో పూజలందుకునే భక్తవత్సలుడు ఉత్సవాల సమయంలో భక్తజనుల నడుమ ఊరేగుతాడు. శ్రీనివాసుని బ్రహ్మోత్సవ శుభవేళ ముక్కోటి దేవతలు సప్తగిరులకు వేంచేసి, వేంకటేశ్వరుని వైభవాన్ని వీక్షిస్తారని పురాణోక్తి.

### పురాణాల్లో ప్రస్తావన

వరాహ, వామన, భవిష్యోత్తర, బ్రహ్మాండ, మార్కండేయ తదితర పురాణాల్లో శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రస్తావన కనిపిస్తుంది. కొన్ని శతాబ్దాల క్రితం ఈ బ్రహ్మోత్సవాలు 12 రోజుల పాటు జరిగేవని శాసనాల్లో లిఖించి ఉంది. అక్టోబర్ 11 ఆదివారం నాడు జరిగే అంకురార్పణ కార్యక్రమంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న శుభ సందర్భంగా అసలు శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు ఎప్పుడు ప్రారంభం అయ్యాయి? బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పూర్తి చరిత్ర గురించి తెలుసుకుందాం.

### పురుషోత్తముని ఎన్నెన్నో ఉత్సవాలు

తిరుమల శ్రీనివాసునికి సామాన్య ఉత్సవాలు, సంవత్సరోత్సవాలు అని రెండు రకాల ఉత్సవాలు ప్రధానంగా జరుగుతాయి. వీటిల్లో బ్రహ్మోత్సవాలు ప్రత్యేకమైనవి. విజయనగర రాజుల కాలంలో శ్రీవారికి అన్ని ఉత్సవాలు ఘనంగా జరిగేవి. అయితే విజయనగర సామ్రాజ్య పతనం తరువాత కర్ణాటక నవాబులు, ఆంగ్లేయులు తిరుమల ఆలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నట్లుగా చరిత్ర చెబుతోంది. వారి ఆధ్వర్యంలో ఖర్చులు అధికమని భావించి దేవదేవునికి జరిగే అనేక ఉత్సవాలు నిలిపివేశారు.

### బ్రహ్మదేవుడే శ్రీకారం చుట్టిన ఉత్సవాలు

అనేక ఉత్సవాలు నిలిపి వేసినప్పటికీ ఆశ్వయుజ మాసంలో వచ్చే బ్రహ్మోత్సవాలు, మూడేళ్లకు ఒకసారి వచ్చే నవరాత్రి బ్రహ్మోత్సవాలు యధాతధంగా నిర్వహించేవారు. నేటికీ ఈ ఉత్సవాలు నిరాటంకంగా కొనసాగుతుండడం విశేషం. సాక్షాత్తు బ్రహ్మదేవుడే శ్రీకారం చుట్టిన ఉత్సవాలు. అందుకే ఈ ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలని పేరు. వాహన సేవలతో సహా తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాలు నేటికీ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

### పదో శతాబ్దం నుంచే

శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆవిర్భావానికి పురాణ పరంపరలో ప్రత్యేకమైన కథనం ఉంది. చరిత్రను పరిశీలిస్తే పదో శతాబ్దం నుంచే శ్రీవారికి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పల్లవ రాజవంశానికి చెందిన

# పళని గాలి సోకితే చాలు దోషాలన్నీ తొలగిపోతాయా? మురుగన్ కొలువైన ఆ క్షేత్రం వెనుక ఉన్న రహస్యమేంటి?





తమిళనాడులోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరు పవిత్ర క్షేత్రాలను ఆరుపడైవీడు అంటారు. ఆరు అంటే ఆరు, 'పడై' అంటే సైన్యం, 'వీడు' అంటే నివాసం అని అర్థం. తారకాసుర సంహారం సమయంలో భూలోకానికి విచ్చేసి రాక్షస సంహారం చేసి, వల్లీ దేవసేనలను వివాహం చేసుకున్న మురుగన్ ఆ క్రమంలో తాను నివసించిన ఆరు పుణ్య క్షేత్రాలను ఆరుపడైవీడు అంటారు. ఈ ఆరు షణ్ముఖ క్షేత్రాలలో మూడవ క్షేత్రంగా విరాజిల్లుతున్న పళని క్షేత్ర ప్రశస్తి గురించి తెలుసుకుందాం.

### పళని ఎక్కడుంది?

తమిళనాడు లోని దిండిగల్ జిల్లాలో ఉన్న పళని అరుల్మిగు దండాయుధ పాణి స్వామి ఆలయం శ్రీ సుబ్రహ్మణ్యుని ఆరు క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధి చెందింది.

తమిళనాట విశేషంగా సుబ్రహ్మణ్యుని ఆరాధన తమిళనాడులో పరమ శివునికి, ఆ స్వామి అర్ధాంగి పార్వతి దేవి, వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామికి ఉన్న ప్రాచుర్యం, ప్రాధాన్యం, ప్రసిద్ధి ఇతర దైవాలకు లేదని చెప్పవచ్చు. ప్రత్యేకించి సుబ్రహ్మణ్య స్వామిని తమిళనాడు ప్రజలు విశేషంగా ఆరాధిస్తారు.

### ఆలయ స్థల పురాణం

తమిళనాడులో వెలసిన సుబ్రహ్మణ్య స్వామి క్షేత్రాలలో పళని ప్రసిద్ధమైనది. ఈ క్షేత్రానికి ఈ పేరు రావడం వెనుక ఒక ఆసక్తికరమైన పురాణ గాథ ఉంది. ఒకసారి కైలాసంలో పరమేశ్వరుడు గణేశుని, కుమారస్వామిని పిలిచి, ఈ యావత్తు విశ్వాన్ని ఎవరు ముందుగా ప్రదక్షిణ చేసి వస్తారో, వారికి ఒక అద్భుతమైన ఫలాన్ని ఇస్తానని చెప్తారు. వెంటనే కుమార స్వామి నెమలి వాహనం ఎక్కి విశ్వాన్ని చుట్టి రావడానికి బయల్దేరుతాడు. తన వాహన వేగం ఏమిటో బాగా తెలిసిన వినాయకుడు కొద్దిసేపు ఆలోచించి, విశ్వరూపులైన తన తల్లిదండ్రుల చుట్టూ అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణ గావించి ఆ అద్భుత ఫలాన్ని పొందుతాడు. త్వరత్వరగా విశ్వ ప్రదక్షిణ పూర్తి గావించుకొని వచ్చిన సుబ్రహ్మణ్యస్వామి జరిగిన సంగతి తెలుసుకొని చిన్నబుచ్చుకుని అలుగుతాడు.

### జ్ఞానఫలమే సుబ్రహ్మణ్యుడు

కుమారస్వామి చిన్నబుచ్చుకోవడం చూసిన శివుడు 'వినాయకునికి ఇచ్చిన ఫలం గురించి నీకెందుకు చింత! నీవే ఒక అద్భుత 'ఫలం – ని' అంటే ఫలానివి! నీ పేరిట ఒక అద్భుత పుణ్యక్షేత్రం ఏర్పడేటట్లు అనుగ్రహిస్తున్నాను, అది నీ స్వంత క్షేత్రం, అక్కడికి వెళ్లి నివాసం ఉండు' అంటూ కుమారుని బుజ్జగించాడు. 'ఫలం – ని'! అనేది కాలక్రమంలో పళని అనే పుణ్యక్షేత్రంగా రూపు దిద్దుకుంది. ఈ క్షేత్రం కుమారస్వామి విశిష్ట నివాస క్షేత్రమయింది!

### మురుగన్ కొండ

పళని దివ్యక్షేత్రం శివగిరి అనే కొండపై ఉంది. ఆలయానికి చేరుకోవడానికి భక్తులు 609 మెట్లు ఎక్కాలి. పకృతి సౌందర్యాలు మధ్య అలరారే ఈ క్షేత్రంలో కుమారస్వామి కొలువై ఉన్నాడు. సాధారణంగా భక్తులు ముందు గిరి ప్రదక్షిణ చేసి ఆ తర్వాత కొండ ఎక్కుతారు! కొండపై భాగం చేరగానే చుట్టూరా కనిపించే సుందర ప్రకృతి దృశ్యాలు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. కొండపైకి చేరుకోగానే ప్రధానంగా రాజగోపురం దర్శనమిస్తుంది. గోపుర ద్వారం నుంచి కొంచెం ముందుకెళ్తే వరవేల్ మండపం కనిపిస్తుంది. ఈ మండప స్తంభాలు అత్యంత సుందరమైన శిలా చిత్రాలతో మంత్రముగ్ధులు చేస్తాయి. ఈ మండపం తర్వాత నవరంగ మండపం ఉంది. ద్వారం వద్ద ద్వారపాలకుల విగ్రహాలను దర్శించుకోవచ్చు.

నవపాషాణ విగ్రహం

గర్భగుడిలో కొలువై ఉన్న కుమారస్వామి విగ్రహం 18 మంది సిద్ధులలో ప్రముఖుడైన భోగార్ పర్యవేక్షణలో రూపొందింపబడిందని అంటారు. ఈ విగ్రహం అనేక ఔషధ గుణాలు కలిగిన అపురూప విగ్రహమని చెబుతారు. పళని సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహాన్ని అత్యంత విషపూరితమైన నవపాషాణాలతో తయారు చేసినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఈ విగ్రహంలో అత్యంత శక్తివంతమైన మూలికా పదార్థాలను నిక్షిప్తం చేసారని అంటారు. ఈ విగ్రహం విశిష్టత ఏమంటే, స్వామి పూజల సందర్భంగా ధూప, దీప సమర్పణల సమయాలలో వెలువడే ఉష్ణానికి విగ్రహంలోని సునిశితమైన మూలికా పదార్థం క్రియాశీలమై ఒక విధమైన వాయువులను వెలువరిస్తుందని, వాటిని పీల్చిన వారికి కొన్ని వ్యాధులకు సంబంధించిన దోషాలు హరించుకుపోతాయని ఆరోగ్యవంతులవుతారని విశ్వాసం.

### సంతాన భాగ్యాన్ని ప్రసాదించే కావడి ఉత్సవాలు

పళని క్షేత్రంలో జరిగే కావడి ఎత్తు ఉత్సవాలు చాలా ప్రసిద్ధి చెందింది. సంతానం లేని భక్తులు ఇక్కడ కావడి ఉత్సవంలో పాల్గొంటే ఏడాది తిరిగేలోపే సంతానాన్ని పొందుతారని విశ్వాసం. అనంతరం భక్తులు తిరిగి పళని క్షేత్రానికి వచ్చి కావడి ఎత్తి మొక్కులు తీర్చుకుంటారు. విశేష పూజలు – ఉత్సవాలు పళని క్షేత్రంలో ప్రతిరోజూ జరిగే నిత్య పూజలతో పాటు ప్రతి మంగళవారం, ఆదివారం సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు, విశేష పూజలు జరుగుతాయి. ప్రతి మాసంలో వచ్చే సుబ్రహ్మణ్యుని జన్మ నక్షత్రమైన కృత్తికా నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక మార్గశిర శుద్ధ షష్టి, ఆడి కృత్తిక సందర్భంగా విశేష వైభవ ఉత్సవాన్ని అత్యంత

# పోషకాహారం అందకపోతే చిన్నారుల 'ఐక్యూ' తగ్గుతుందా? - ఏ వయస్సులో ఏం ఇవ్వాలి?



తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు అహర్నిశలు శ్రమిస్తుంటారు. పుట్టినప్పటి నుంచి వారి యోగక్షేమాలు చూస్తూ, ఎలాంటి కష్టం రాకుండా ప్రణాళికలు రచిస్తుంటారు. వారికి ఇలా అన్ని రకాల సౌకర్యాలు కల్పించటం ఎంత ముఖ్యమో, సరైన పోషకాహారం అందివ్వడమూ అంతే ప్రధానం. పసిపిల్లలకు రెండేళ్ల వయసు వచ్చే వరకు ఆరోగ్య సంరక్షణలో ఇదే అత్యంత కీలకం. ఈ దశలో పోషకాహారం అందడంలో ఏ మాత్రం లోటున్నా చిన్నారుల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎదుగుదల లోపం బాహ్యంగా కనిపిస్తే, ఆశించిన స్థాయిలో మెదడు పరిణతి చెందకపోవడం అంతర్గత లోపంగా పరిగణించొచ్చు. ఫలితంగా, ఐక్యూ స్థాయిలు పతనమయ్యే ఆస్కారముంటుంది. సరైన అనుబంధ పోషకాహారం అందని పక్షంలో 7-10 వరకు ఐక్యూ పాయింట్లు తగ్గుతాయని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు.తొలి రెండేళ్లలోనే :చిన్నారుల్లో వయసుకు తగిన విధంగా శరీరం, మెదడు ఎదుగుదలకు రోజూవారీ ఇచ్చే ఆహారమే అసలైన పునాది.సరైన పోషణ లేకపోతే ఆశించిన స్థాయిలో మెదడు పరిణతి చెందదు. మొదటి రెండేళ్లు చిన్నారుల మెదడు అభివృద్ధి చెందడంలో అత్యంత కీలకం. ఈ కాలంలోనే మెదడు 80 శాతం వృద్ధి చెందుతుంది. మిగతా జీవితాంతం పరిణతి చెందేది కేవలం 20 శాతం మాత్రమే.బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. ఏడో నెల నుంచి అనుబంధ పోషకాహారం ఇవ్వడం ప్రారంభించాలి. ఇలా రెండేళ్ల వరకు కొనసాగించాలి. ఇందులో ఏ మాత్రం జాప్యం జరిగినా చిన్నారి ఎదుగుదల మందగిస్తు ంది.ఆరు నెలల్లోపు పిల్లలు ఈ లోపానికి గురయ్యే అవకాశం 20 శాతం ఉండగా, 7 నుంచి 24 నెలల వయసున్న వారిలో 50 శాతం మేర ప్రభావం ఉంటుంది. ఉదయాన్నే పచ్చి వెల్లుల్లి తింటున్నారా? - నిపుణులు ఏమంటున్నారంటే!ఏటేటా తగ్గుతున్నా : అంగన్?వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం చినా ్నరులకు అనుబంధ పోషకాహారం అందిస్తోంది. ఫలితంగా, ఏటా పోషకాహార లోపంతో బాధ పడే చిన్నారుల సంఖ్య క్రమంగా తగ్గుతు న్నప్పటికీ, పూర్తి స్థాయిలో అడ్డుకట్టపడటం లేదు.2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఏపీలో వయసుకు తగిన ఎత్తు లేని పిల్లల సంఖ్య 31.2 శాతం ఉండగా, 2023-24 నాటికి 24.6 శాతానికి తగ్గింది. ప్రస్తుతం ఈ ఏడాది మే నాటికి 9.04 శాతం నమోదైంది.2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఏపీలో ఎత్తుకు తగిన బరువు లేనివారు 16.1 శాతం ఉంది. 2023-24 నాటికి 12.3 శాతానికి తగ్గగా, ప్రస్తుతం 2.98 శాతానికి చేరింది. ఈ విభాగంలో తీవ్రమైన లోపం ఉన్నవారి సంఖ్య 0.68 శాతంగా ఉంది.ఐక్యూపై ప్రభావం :బాల్యంలో పోషకాహారం సక్రమంగా అందకపోతే ఐదేళ్ల తర్వాత ఐక్యూ స్థాయిపైనా ప్రభావం చూపిస్తుంది. ఇంటెలిజెన్స్ కోషియెంట్, కాగ్నటివ్ లెవల్, జ్ఞాపక సామర్థ్యం, అధ్యయన సామర్థ్యం తగ్గిపోతుంది. అంతర్గత నైపుణ్యాల్లో నూ తగ్గుదల కనిపిస్తుంది.సాధారణంగా పిల్లల్లో 120 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు ఉంటే సుపీరియర్ ఐక్యూగా, 110-119 మధ్య ఉంటే ఇంటెలిజెంట్?గా, 90-109 మధ్య ఉంటే సాధారణంగా లెక్కిస్తారు.బాల్యంలో అయోడిన్ లోపం కారణంగా ఐక్యూ 10-15 పాయింట్లు తగ్గుతుంది.శపడే చిన్నారుల సంఖ్య క్రమంగా తగ్గుత న్నప్పటికీ, పూర్తి స్థాయిలో అడ్డుకట్టపడటం లేదు.2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఏపీలో వయసుకు తగిన ఎత్తు లేని పిల్లల సంఖ్య 31.2 శాతం ఉండగా, 2023-24 నాటికి 24.6 శాతానికి తగ్గింది. ప్రస్తుతం ఈ ఏడాది మే నాటికి 9.04 శాతం నమోదైంది.2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఏపీలో ఎత్తుకు తగిన బరువు లేనివారు 16.1 శాతం ఉంది. 2023-24 నాటికి 12.3 చేరింది. ఈ విభాగంలో తీవ్రమైన లోపం ఉసంఖ్య 0.68 శాతంగా ఉంది.ఐక్యూపై ప్రభావం :బాల్యంలో పోషకాహారం సక్రమంగా అందకపోతే ఐదేళ్ల ైశవ దశలో ఐరన్ లోపం జ్ఞాపకశక్తిని ప్రభావితం చేస్తుంది. 2-6 ఐక్యూ పాయింట్లు తగ్గుతాయి.చిన్నతనంలో విటమిన్ బి-12 లోపం వస్తే ఐక్యూలో 2-7 పాయింట్ల తగ్గుదల కనిపిస్తుంది

# దశాబ్దాల వంతెన కలను నిజం చేస్తూ నిర్మాణానికి శ్రీకారం

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు

- శాసనాపల్లి - పెదవేమలి ప్రజల హర్షధ్వానాల మధ్య శంకుస్థాపన
- ఎన్నికల హామీ నెరవేర్చటం పట్ల సంతోషం
- 6 కోట్ల 12 లక్షల రూపాయలతో వంతెన నిర్మాణం
- గోకులం షెడ్లు ప్రారంభం, సిసి రోడ్లు ప్రారంభం



**గజపతినగరం, అక్టోబర్ 11:** జామి మండలంలోని శాసనాపల్లి – పెదవేమలి ప్రజల దశాబ్దాల వంతెన కలను నిజం చేస్తూ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శాసనాపల్లి – పెదవేమలి గ్రామాల మధ్య దూరాన్ని తగ్గించే వంతెన కొరకు 6 కోట్ల 12 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టబోయే వంతెన నిర్మాణానికి ప్రజల హర్షధ్వానాల మధ్య ఆదివారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు గ్రామస్తులు మేళతాళములు, టపాసుల మోతల మధ్య, పూర్ణకుంభంతో, చిన్నారులు వరి కంకులతో తయారుచేసిన బొకేను అందజేసి ఘన స్వాగతం పలికారు. వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన చిన్నారులు, పెద్దలతో కలిసి థాంక్యూ సీఎం సార్.... థాంక్యూ డిప్యూటీ సీఎం సార్... థాంక్యూ మినిస్టర్ సార్... అంటూ సంతకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజల చిరకాల వాంఛ అయిన వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని దత్తి పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన సందర్భంలో నియోజకవర్గానికి సార్వగడ్డ రిజర్వాయర్, మరివలస, శాసనపల్లి లో వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని ముఖ్యమంత్రి వెంటనే వరాలు ప్రకటించడం జరిగిందన్నారు. పెండింగ్లో ఉన్న వంతెన నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టితో కేంద్ర ప్రభుత్వ సహకారంతో సాస్కి ప్రాజెక్ట్ నిధులను మంజూరు చేయటం జరిగిందన్నారు. తన తాత పైడితల్లి నాయుడు గారిని ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ వంతెన నిర్మాణంతో గంట్యాడ – భీమసింగి మధ్య దూరం తగ్గి ప్రయాణ సౌలభ్యాలు మెరుగుపడతాయన్నారు. అలాగే రైతన్నలకు, కూలీలకు వ్యవసాయ పనులు నిమిత్తం రాకపోకలు సాగించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు కావలసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందించడం జరుగుతుందని, ప్రజలందరూ కూడా ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. గ్రామంలో ఉన్న చిన్నారులందరినీ తప్పనిసరిగా చదివించాలని, చదువు ద్వారానే మంచి భవిష్యత్తును పొందవచ్చని, చదువుకోవటం ద్వారా కుటుంబ జీవన విధానం మారుతుందని మంత్రి పిలుపునిచ్చారు. వంతెన నిర్మాణం కోసం ఉన్న అనేక అడ్డంకులను అధిగమించి పనులకు శంకుస్థాపన చేయటం సంతోషంగా ఉందన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో ప్రజలకు మంచి చేస్తున్న కూటమి నాయకులను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి కొండపల్లి పిలుపునిచ్చారు. గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ కలయో, నిజమో తెలియటం లేదని, ప్రజల రాకపోకల సౌలభ్యం కోసం వంతెన నిర్మాణం కలగానే మిగిలిపోతుందని అనుకున్నామని, వంతెన నిర్మాణంతో మా చిన్నారుల భవిష్యత్తులు మారడంతో పాటు, విద్య, వైద్యం కోసం రవాణా సదుపాయం వేగవంతంగా జరుగుతుందని ఆనంద భాష్పాలతో తెలిపారు. పెదవేమలి, మురపాక, సిరిపురం, లక్కీ డాం, శాసనపల్లి, సోమయాజులపాలెం, వెంకట్రాజుపాలెం గ్రామస్తులకు కొత్తవలస మీదుగా వైజాగ్ చేరుకోవడానికి ఈ వంతెన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వంతెన ఏర్పాటుతో పది కిలోమీటర్ల పైగా ప్రయాణ సమయం ఆదా అవుతుందన్నారు. భక్తుల కోరిక నెరవేర్చిన దేవుడితో మా గ్రామ ప్రజలకు సమానమని మంత్రి కొండపల్లి నీ కొనియాడారు. కూటమి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయవాడలో అట్టహాసంగా 'జాతీయ సరస్ ఆజీవిక మేళా--2026'

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- అక్టోబర్ 13 నుంచి పున్నమి ఘాట్‌లో ప్రారంభం
- నవరాత్రి శోభతో పాటు గ్రామీణ మహిళా శక్తికి వేదికగా సరస్ మేళా
- 576 స్టాళ్లతో అద్భుత ఏర్పాట్లు
- స్వయం ఏపీ బ్రాండ్ అమ్మకాలకు సువర్ణావకాశం



**అమరావతి, అక్టోబర్ 11 :** దేశవ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామీణ కళాకారులు, పారిశ్రామికవేత్తల అద్భుతమైన ఉత్పత్తులకు జాతీయస్థాయిలో గొప్ప మార్కెటింగ్ వేదికగా ' జాతీయ సరస్ ఆజీవిక మేళా--2026 ' నిలుస్తోందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలోని పున్నమి ఘాట్‌లో అక్టోబర్ 13 నుంచి 31 వరకు అత్యంత వైభవంగా జరిగే ఈ కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దార్శనికత, కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారి సహకారంతో ఏర్పాటవుతోందని మంత్రి కొనియాడారు. ఈ మేళాలో రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చే మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా 576 స్టాళ్లు ఏర్పాటు చేశామని.. రాష్ట్రం నుంచి అత్యధికంగా 208 స్టాళ్లు ఉండగా, రాజస్థాన్ (24), మధ్యప్రదేశ్ (23), ఉత్తంప్రదేశ్ (22), మహారాష్ట్ర (21), పశ్చిమ బెంగాల్ (19), కేరళ (17), పంజాబ్ (17) రకరకాల స్టాల్స్ ఈ మేళాలో కొలువు దీరుతున్నాయని కొండపల్లి స్పష్టం చేశారు. ఏపీ ఎస్‌హెచ్‌జి మహిళలు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు 'స్వయం ఏపీ' బ్రాండ్ కింద తమ ఉత్పత్తులను జాతీయ స్థాయిలో ప్రదర్శించి, విక్రయించేందుకు ఇది సువర్ణావకాశం అని చంద్రబాబు గారి నాయకత్వంలో రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దే లక్ష్యంతో సెర్ప్, మెప్మా సంస్థలు అంకితభావంతో పనిచేస్తున్నాయని మంత్రి కొనియాడారు. నవరాత్రి ఉత్సవాలతో పాటు సరస్ మేళా శోభ ప్రసిద్ధ బెజవాడ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్‌తో పాటు జాతీయ సరస్ ఆజీవిక మేళా ఒకే సమయంలో జరగడం భక్తులకు, ప్రజలకు గొప్ప అవకాశమని మంత్రి తెలిపారు.

అమ్మవారి దర్శనానికి వచ్చే వారు ఈ మేళాను సందర్శించి దేశవ్యాప్త రుచు లు, వస్తువులను ఆస్వాదించవచ్చని పిలుపుని చ్చారు. ఈ మేళాలో చేనేత ఉత్పత్తులు ఉప్పాడ, వెంకటగిరి, పట్టు చీరలు, కలంకారి వస్త్రాలు, ఖాదీ దుస్తులు మరియు గృహ అలంకరణ వస్తువులతో పాటు చేతిపనుల వస్తువులైన చెక్క శిల్పాలు, టెర్రకోట పాత్రలు, జూట్ బ్యాగులు, ప్రకృతి సిద్ధమైన సబ్బులు, హెర్బల్ ఉత్పత్తులు కూడా ప్రదర్శనలో ఉంచుతారని తెలిపారు. అలాగే చిరుధాన్యాలు (మిల్లెట్స్), సంప్రదాయ స్వీట్లు, కోల్డ్ ప్రెస్డ్ నూనెలు, నాణ్యమైన ఊరగాయలు, తేనె మరియు అటవీ సహజ ఉత్పత్తులతో పాటు వివిధ రాష్ట్రాల ప్రసిద్ధ లైవ్ ఫుడ్ స్టాళ్లు కూడా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. మేళాకు వచ్చే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విశాలమైన పార్కింగ్, తాగునీరు, భద్రత మరియు వైద్య శిబిరాలు వంటి అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని విజయవాడ చుట్టుపక్కల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామీణ మహిళా శక్తిని ప్రోత్సహించాలని మంత్రి కొండపల్లి విజ్ఞప్తి చేశారు.

# ఏకగ్రీవంగా ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

- అధ్యక్షుడిగా కోటగిరి శ్రీధర్.. జనరల్ సెక్రటరీగా ఎం. డేనియల్ ప్రదీప్




**కామవరపు కోట, అక్టోబర్ 11:** ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (రిజి. నెం. 963/2019) నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం ఈస్ట్ ఎడవల్లి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మండపంలో నిర్వహించారు. గత నెల 14న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం జరిగిన ఈ ఎన్నికల్లో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి. శ్యామ్ ప్రసాద్ ఫలితాలను ప్రకటించారు. అధ్యక్షుడిగా కోటగిరి శ్రీధర్, ఉపాధ్యక్షులు–1గా టంగుటూరు రాధికా రెడ్డి ఉపాధ్యక్షులు–2గా గుత్తికొండ వంశీ కిరణ్, ఉపాధ్యక్షులు–3గా జె.వి. అనిల్ కుమార్, కోశాధికారిగా ఏలేశ్వరపు నీలాద్రి వెంకట కుమార్ ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక సభ్యులుగా కె. క్రాంతి కుమార్, జి.ఎస్.ఎస్. పవన్ కుమార్, ఎం. అచ్యుతాంబ, జి. సరిత, ఎం.వి.ఎస్. సాయి కుమార్, బాపనపల్లి ఉమా శంకర్, ఎ. రెడ్డప్ప, ఎం. అంజలీ దేవి, బి. చక్రవర్తి, డి. మౌనిక ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ తరపున స్వేన్ హరేంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ తరపున బడేటి వెంకట్రామయ్య పరిశీలకులుగా హాజరయ్యారు. జనరల్ సెక్రటరీగా ఎం. డేనియల్ ప్రదీప్ఎన్నికల అనంతరం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఎం. డేనియల్ ప్రదీప్‌ను జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలో ఫుట్‌బాల్ అభివృద్ధి, క్రీడాకారులకు మెరుగైన అవకాశాల కల్పన, ప్రతిభావంతులను గుర్తించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు రాష్ట్రంలో ఫుట్‌బాల్ అభివృద్ధే లక్ష్యం: కోటగిరి శ్రీధర్ మీడియా సమావేశంలో అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడ అభివృద్ధే నూతన కార్యవర్గం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి పట్టణంలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, యువ క్రీడాకారులకు తగిన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచి క్రీడను అభివృద్ధి చేస్తూ, మరింత మంది యువతను ఫుట్‌బాల్ వైపు ఆకర్షించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర క్రీడాకారులు ఉన్నత స్థాయిలో రాణించేలా అవసరమైన ప్రోత్సాహం అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

# శ్రీ మండవ వెంకట్రామయ్య గారి జీవితం భావితరాలకు మార్గదర్శకం





- భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు
- భువి నుంచి భువనం వరకు' పుస్తకాన్ని ఆవిష్కరించిన పూర్వ ఉపరాష్ట్రపతి
- నిరాడంబరత, రైతు సంక్షేమమే ధ్యేయంగా ఆయన జీవన ప్రస్థానం సాగిందని ప్రశంస

**నూజివీడు, అక్టోబర్, 11 :** మహోన్నత వ్యక్తిత్వం, నిష్కళంక జీవన విధానానికి నిలువెత్తు రూపమైన శ్రీ మండవ వెంకట్రామయ్య జీవిత గమనం భావితరాలకు గొప్ప మార్గదర్శకమని భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. కీ.శే మండవ వెంకట్రామయ్య గారి స్మృతికి నివాళులు అర్పిస్తూ, ఆయన జీవిత విశేషాలతో రూపొందించిన 'భువి నుంచి భువనం వరకు' పుస్తకాన్ని నూజివీడు మండలం తుక్కులూరులో జరిగిన స్మారక కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించ డానికి ముందు శ్రీ వెంకయ్య నాయుడు గారు మహోన్నత ప్రజానాయకులు, లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. గుజరాత్‌లో నవ్‌నిర్మాణ ఉద్యమానికి, బీహార్‌లో సంపూర్ణ విప్లవానికి స్ఫూర్తినిచ్చిన జేపీ.. ఛాత్ర యువ సంఘర్షణ వాహిని వంటి యువజన ఉద్యమాలకు దిశానిర్దేశం చేశారని కొనియాడారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లోనూ అధికారానికి, పదవులకు ప్రాధాన్యం ఇవ్వకుండా ప్రజల స్వేచ్ఛా హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన నిర్భయ విప్లవ యోధుడు జయప్రకాష్ నారాయణ్ అని ఆయన స్మరించుకున్నారు. అనంతరం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, ఒక మహోన్నత జీవితాన్ని, ఒక తరం సాక్ష్యాన్ని మన కళ్లముందు కదిలిన సత్యసంధమైన జీవన విధానాన్ని మరోసారి స్మరించుకోవడానికి ఇక్కడకు చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మండవ వెంకట్రామయ్య కుమారుడు శ్రీ మండవ ప్రభాకర్ సహా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్రం పూర్వం జన్మించి, భారతదేశం ఎదుగుతున్న ప్రతి మలుపునూ ప్రత్యక్షంగా చూసిన ఒక తరం ప్రతినిధి వెంకట్రామయ్య అని వెంకయ్య నాయుడు అన్నారు. ఆ రోజుల్లోనే ఉన్నత విద్యా ప్రమాణాలకు నిలయమైన బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఎస్సీ. పట్టా పొందినప్పటికీ, పట్టణాలకే పరిమితం కాకుండా స్వగ్రామాన్ని వెతుక్కుంటూ వచ్చి విత్తన పరిశ్రమను స్థాపించారని గుర్తుచేశారు. వ్యాపారంతో పాటు ప్రజా ప్రయోజనాన్ని ప్రధాన ధ్యేయంగా ఎంచుకున్న మహా మనీషి అని, వ్యాపారంలో ఎదురుదెబ్బలను ఓటములుగా కాక జీవిత పాఠాలుగా స్వీకరించే మనోధైర్యం ఆయన సొంతమని కొనియాడారు. చివరి వరకు ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, వారి సొంత కాళ్లపై నిలదొక్కుకోవడానికి అండగా నిలిచారని ప్రశంసించారు. వ్యాపారం అంటే కేవలం ధనార్జన కాదనే నమ్మకంతో శ్రీ వెంకట్రామయ్య ముందుకు సాగారని వెంకయ్య నాయుడు గుర్తుచేశారు. ముఖ్యంగా రైతుతో ముడిపడిన వ్యాపారంలో రైతు ప్రయోజనమే పరమావధి అని, రైతు కేవలం ఒక కస్టమర్ కాదని, వ్యవసాయోత్పత్తి విధానంలో మనతో విడదీయరాని భాగస్వామి అని ఆయన విశ్వసించారన్నారు. నాణ్యమైన విత్తనం రైతుకు అందుబాటు ధరలో చేరితేనే సమాజం బాగుపడుతుందని నమ్మిన నిజమైన వ్యవసాయ రుషి అని అభివర్ణించారు. అలాగే ఆయన కోడలు శ్రీమతి ఆశాప్రియ సైతం స్వర్ణభారత్ ట్రస్ట్ కు అందించిన సహకారం, సంస్కృతి పట్ల వారి నిబద్ధత ఎంతో గొప్పవని కొనియాడారు. సమాజంలో పెద్దలు పంచే విలువలు, సంస్కృతి, కుటుంబ మూలాలను నేటి యువత ఎప్పటికీ మరవకూడదని శ్రీ వెంకయ్య నాయుడు హితవు పలికారు. "రేపు ఫొటో ముందు కన్నీరు కార్చడం కంటే, పెద్దలు బతికున్నప్పుడే వారి పక్కన కూర్చుని సమయం గడపాలి, వారి అనుభవాలను తెలుసుకోవాలి" అని ఆయన యువతకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను, బామ్మ తాతయ్యలను ప్రేమించడం, గౌరవించడం మన అస్తిత్వానికి మూలమని చెప్పారు. కార్యక్రమానికి టిటిడి అన్నమయ్య ప్రాజెక్ట్ డైరెక్టర్ మేడసాని మోహన్ అధ్యక్షత వహించారు. గౌరీశంకర్ ఆలపించిన అన్నమయ్య, త్యాగయ్య కృతులు ఆహూతులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ప్రముఖులు కరణం బలరామకృష్ణ మూర్తి, లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు జయప్రకాశ్ నారాయణ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మాజీ చైర్మన్ కె. వి చౌదరి, బొల్లినేని కృష్ణయ్య , ప్రభృతులు పాల్గొన్నారు.

# క్యూ.ఆర్ కోడ్ ద్వారా పిజిఆర్ఎస్ సేవలపై పై స్పందన తెలియజేయండి -జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వివి

**ఏలూరు, అక్టోబర్, 11 :** పిజిఆర్ఎస్ ద్వారా అందిన సేవలపై ప్రజల అభిప్రాయాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కోరారు. ప్రజలకు మరింత పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగా పిజిఆర్ఎస్ ద్వారా అందించే సేవలపై ప్రజలను అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా కోరుతున్నదన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించడం జరిగిందన్నారు. పి.జి.ఆర్.ఎస్ సేవలు పొందిన ప్రజలు తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని, ప్రజలకు మరింత పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగా పిజిఆర్ఎస్ ద్వారా అందించే సేవలపై ప్రజలను అభిప్రాయాలను సంతృప్తి స్థాయిని తెలియజేయవచ్చన్నారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్. ఎస్ పోర్టల్ చేరుతుందన్నారు. ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్‌ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

క్యూ.ఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజే స్తూ మ రింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు




# అరెస్ట్ కాదు గూండాలతో కిడ్నాప్ చేయించారు



ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీకేంద్ర ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్ చేసినందుకు తనను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారనే వార్తలను ఆయన ఖండించారు. జైలు నుంచి విడుదలైన ఆయన ఆదివారం వీడియో పోస్ట్‌లో తనను ఎవరూ అరెస్ట్ చేయలేదని, అదుపులోకి తీసుకోలేదని తెలిపారు. గూండాలతో తనను కిడ్నాప్ చేయించారని రాఠీ నరేంద్ర మోడీ సర్కార్‌పై మండిపడ్డారు. కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు మేరకు జంతర్ మంతర్ వద్ద నిరసనలను అడ్డుకునే క్రమంలో ఢిల్లీ పోలీసులు ధ్రువ్ రాఠీని అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలో పాల్గొనాలనుకున్న రాఠీని గురుగ్రామ్‌లోని ఇంటి నుంచి తరలించారు.

## ఇంద్రకీలాద్రిపై గాయత్రీ దేవి అలంకారంలో కనకదుర్గమ్మ

# ఈ రోజు అమ్మవారి దర్శనం ప్రత్యేకత ఇదే

**విజయవాడ:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఇవాళ శ్రీ కనకదుర్గమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. నవరాత్రుల రెండో రోజున అమ్మవారిని ఈ దివ్య రూపంలో దర్శించుకోవడానికి భక్తులు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.
గాయత్రీ దేవి అలంకారం జ్ఞానం, పవిత్రత, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా భావిస్తారు. గాయత్రీ మంత్రం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మంత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. గాయత్రీ దేవిని ఆరాధించడం ద్వారా బుద్ధి వికాసం, జ్ఞానప్రాప్తి, సద్బుద్ధి కలుగుతాయని భక్తుల విశ్వాసం. విద్యార్థులు, విద్యాభిలాషులు, ఆధ్యాత్మిక సాధకులు అమ్మవారి అనుగ్రహం కోసం ప్రత్యేకంగా ప్రార్థి



స్తారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఇంద్ర కీలాద్రిపై ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వేద మంత్రోచ్చారణలు, సంప్రదాయ పూజలు, హారతులతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. దసరా ఉత్సవాల సమయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇంద్రకీలాద్రికి తరలిరానున్నారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు, క్యూలైన్లు, భద్రతా చర్యలపై దృష్టి సారించారు. మొత్తంగా, శరన్నవరాత్రుల్లో రెండో రోజైన సోమవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమివ్వనున్న కనకదుర్గమ్మను దర్శించుకోవడం భక్తులకు ఆధ్యాత్మికంగా ప్రత్యేకమైన సందర్భం. జ్ఞానం, సద్బుద్ధి, మన శ్శాంతి ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థిస్తూ భక్తులు ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొననున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించి ఆమె కృప కు పాత్రులు కావాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

# గర్భం కోసం ప్రయత్నిస్తున్న మహిళలు..

# ఎప్పుడు ఫెర్టిలిటీ నిపుణులని కలవాలి.

గర్భం కోసం ప్రయత్నిస్తున్నప్పుడు ఎన్నో సందేహాలు తలెత్తుతుంటాయి. ముఖ్యంగా ఆశించినంత త్వరగా గర్భం దాల్చకపోతే ఆందోళన పెరుగుతుంది. కొందరు దంపతులు కొన్ని నెలల్లోనే గర్భం దాల్చుతుండగా, మరికొందరికి తమ సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతున్న అంశాలను తెలుసుకోవడానికి వైద్యుల మార్గదర్శకత్వం అవసరం అవుతుంది. వయసు, నెలసరి ఆరోగ్యం, గతంలో గర్భధారణ జరిగిందా లేదా, ఇతర వైద్య సమస్యలు, భాగస్వామి పునరుత్పత్తి ఆరోగ్యం వంటి అంశాలు గర్భం దాల్చడానికి పట్టే సమయాన్ని ప్రభావితం చేస్తాయి. ఫెర్టిలిటీ నిపుణుడిని ఎప్పుడు సంప్రదించాలో తెలుసుకోవడం ద్వారా దంపతులు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను అర్థం చేసుకోవడంతోపాటు అనవసరమైన ఆలస్యాన్ని నివారించవచ్చు. పూర్తిగా వేచి చూడవద్దు.. ఫెర్టిలిటీ నిపుణుడు డాక్టర్ పునీత్ రాణా అరోరా ప్రకారం ప్రతి దంపతులకు వర్తించే ఒకే విధమైన సమయ పరిమితి ఉండదు. ఫెర్టిలిటీ సమస్యల కోసం వైద్య సహాయం తీసుకోవాల్సిన సమయం వయసు, వైద్య చరిత్ర, గర్భం దాల్చడాన్ని ప్రభావితం చేసే సమస్యలు ఇప్పటికే ఉన్నాయా లేదా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. 35 ఏళ్లలోపు మహిళలు 12 నెలల పాటు క్రమం తప్పకుండా, ఎలాంటి గర్భనిరోధకాలు ఉపయోగించకుండా లైంగిక సంబంధం కలిగి ఉన్నప్పటికీ గర్భం దాల్చకపోతే సాధారణంగా ఫెర్టిలిటీ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అయితే, సంతానోత్పత్తిపై ఇప్పటికే అనుమానం ఉన్నా లేదా గర్భధారణను ప్రభావితం చేసే వైద్య సమస్య ఏదైనా ఉన్నా, పూర్తి ఏడాది వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. ఈ వయస్సు ఉన్న మహిళలు అయితే..35 నుంచి 39 ఏళ్ల మధ్య వయసున్న మహిళలు ఆరు నెలల పాటు ప్రయత్నించినా గర్భం దాల్చకపోతే ఫెర్టిలిటీ నిపుణులని సంప్రదించడాన్ని పరిగణించాలి. వయసు పెరిగే కొద్దీ సహజంగా సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. అందువల్ల ముందుగానే వైద్య సలహా తీసుకోవడం ద్వారా సమస్యలను గుర్తించి అందుబాటులో ఉన్న చికిత్సా అవకాశాల గురించి తెలుసుకోవచ్చు. 40 ఏళు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న మహిళలు చాలా నెలలు ప్రయత్నించిన తర్వాతే కాకుండా, అంతకంటే ముందుగానే ఫెర్టిలిటీ పరీక్షలు చేయించుకోవడాన్ని పరిగణించవచ్చు. నెలసరి చక్రం అండోత్సర్గం, పునరుత్పత్తి ఆరోగ్యం గురించి ముఖ్యమైన సంకేతాలను అందిస్తుంది. క్రమం తప్పిన నెలసరి, తీవ్రమైన నెలసరి నొప్పులు లేదా నెలసరి పూర్తిగా రాకపోవడం వంటి సమస్యలు గర్భధారణను ప్రభావితం చేసే కొన్ని పరిస్థితులతో సంబంధం కలిగి ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో గైనకాలజిస్ట్ లేదా ఫెర్టిలిటీ నిపుణులని ముందుగానే సంప్రదించడం ద్వారా అసలు కారణాన్ని గుర్తించేందుకు అవకాశం ఉంటుంది. 6 నెలల వెయిటింగ్ వద్దు..దంపతుల్లో ఎవరికైనా సరే సంతానోత్పత్తిని ప్రభావితం చేసే వైద్య పరిస్థితి ఇప్పటికే ఉన్నట్లయితే ఆరు నెలలు లేదా ఏడాది పాటు వేచి ఉండాల్సిన అవసరం ఉండదని డాక్టర్ అరోరా చెప్పారు. ఎండోమెట్రియోసిస్, పీసీఓఎస్, గతంలో పెల్విక్ ప్రాంతంలో శస్త్రచికిత్స జరగడం, ఫాలోపియన్ ట్యూబ్‌లకు సంబంధించిన సమస్యలు, వీర్యకణాల పరీక్షలో అసాధారణ ఫలితాలు వంటి అంశాలు ఇందులో ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో ముందుగానే వైద్యుడిని సంప్రదించడం ద్వారా మరిన్ని పరీక్షలు లేదా చికిత్స అవసరమా అనేది నిర్ణయించుకోవచ్చు. పలుమార్లు గర్భధారణ కోల్పోయిన దంపతులు ఫెర్టిలిటీ నిపుణులని సంప్రదించడం ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఫెర్టిలిటీ నిపుణుడిని ఎప్పుడు సంప్రదించాలో తెలుసుకోవడం ద్వారా దంపతులు తమకు అందుబాటు



లో ఉన్న అవకాశాలను అర్థం చేసుకోవడంతోపాటు అనవసరమైన ఆలస్యాన్ని నివారించవచ్చు. పూర్తిగా వేచి చూడవద్దు.. ఫెర్టిలిటీ నిపుణుడు డాక్టర్ పునీత్ రాణా అరోరా ప్రకారం ప్రతి దంపతులకు వర్తించే ఒకే విధమైన సమయ పరిమితి ఉండదు. ఫెర్టిలిటీ సమస్యల కోసం వైద్య సహాయం తీసుకోవాల్సిన సమయం వయసు, వైద్య చరిత్ర, గర్భం దాల్చడాన్ని ప్రభావితం చేసే సమస్యలు ఇప్పటికే ఉన్నాయా లేదా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. 35 ఏళ్లలోపు మహిళలు 12 నెలల పాటు క్రమం తప్పకుండా, ఎలాంటి గర్భనిరోధకాలు ఉపయోగించకుండా లైంగిక సంబంధం కలిగి ఉన్నప్పటికీ గర్భం దాల్చకపోతే సాధారణంగా ఫెర్టిలిటీ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అయితే, సంతానోత్పత్తిపై ఇప్పటికే అనుమానం ఉన్నా లేదా గర్భధారణను ప్రభావితం చేసే వైద్య సమస్య ఏదైనా ఉన్నా, పూర్తి ఏడాది వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. ఈ వయస్సు ఉన్న మహిళలు అయితే..35 నుంచి 39 ఏళ్ల మధ్య వయసున్న మహిళలు ఆరు నెలల పాటు ప్రయత్నించినా గర్భం దాల్చకపోతే ఫెర్టిలిటీ నిపుణులని సంప్రదించడాన్ని పరిగణించాలి. వ్యక్తిగత పరిస్థితిని బట్టి హార్మోన్ల సమస్యలు, జన్యుప రమైన కారణాలు, గర్భాశయం లేదా ఇతర శరీర నిర్మాణ సమస్యలు, ఇతర పునరుత్పత్తి ఆరోగ్య సమస్యలు వంటి కారణాలను నిపుణులు పరిశీలిస్తారు. వ్యక్తిగత పరిస్థితులకు అనుగుణంగా చికిత్స..ఐవీఎఫ్ చేయించుకోవడానికి సిద్ధమయ్యే వరకు ఫెర్టిలిటీ నిపుణులని సంప్ర దించాల్సిన అవసరం లేదు అనుకోవడం సరైంది కాదు. ఫెర్టిలిటీ నిపుణులు ఫెర్టిలిటీ పరీక్షల గురించి వివరించడంతోపాటు ఐయూఐ, ఐవీఎఫ్ వంటి చికిత్సా విధానాలను వివరిస్తారు. ముందుగానే ఫెర్టిలిటీ పరీక్షలు చేయించుకోవడాన్ని పరిగణించవచ్చు. నెలసరి చక్రం అండోత్సర్గం, పునరుత్పత్తి ఆరోగ్యం గురించి ముఖ్యమైన సంకేతాలను అందిస్తుంది. క్రమం తప్పిన నెలసరి, తీవ్రమైన నెలసరి నొప్పులు లేదా నెలసరి పూర్తిగా రాకపోవడం వంటి సమస్యలు గర్భధారణను ప్రభావితం చేసే కొన్ని పరిస్థితులతో సంబంధం కలిగి ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో గైనకాలజిస్ట్ లేదా ఫెర్టిలిటీ నిపుణులని ముందుగానే సంప్రదించడం ద్వారా అసలు కారణాన్ని గుర్తించేందుకు అవకాశం ఉంటుంది. 6 నెలల వెయిటింగ్ వద్దు..దంపతుల్లో ఎవరికైనా సరే సంతానోత్పత్తిని ప్రభావితం చేసే వైద్య పరిస్థితి ఇప్పటికే ఉన్నట్లయితే ఆరు నెలలు లేదా ఏడాది పాటు వేచి ఉండాల్సిన అవసరం ఉండదని డాక్టర్ అరోరా చెప్పారు...ఫెర్టిలిటీ నిపుణుడు డాక్టర్ పునీత్ రాణా అరోరా ప్రకారం ప్రతి దంపతులకు వర్తించే ఒకే విధమైన సమయ పరిమితి ఉండదు. ఫెర్టిలిటీ సమస్యల కోసం వైద్య సహాయం తీసుకోవాల్సిన సమయం వయసు, వైద్య చరిత్ర, గర్భం దాల్చడాన్ని ప్రభావితం చేసే సమస్యలు ఇప్పటికే ఉన్నాయా లేదా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. 35 ఏళ్లలోపు మహిళలు 12 నెలల పాటు క్రమం తప్పకుండా, ఎలాంటి గర్భనిరోధకాలు ఉపయోగించకుండా లైంగిక సంబంధం కలిగి ఉన్నప్పటికీ గర్భం దాల్చకపో తే సాధారణంగా ఫెర్టిలిటీ పరీక్షలు చేయించు కోవాలని చెప్పారు. అయితే, సంతానోత్పత్తిపై ఇప్పటికే అనుమానం ఉన్నా లేదా గర్భధారణను ప్రభావితం చేసే వైద్య సమస్య ఏదైనా ఉన్నా, పూర్తి ఏడాది వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. ఈ వయస్సు ఉన్న మహిళలు అయితే. ఎండోమెట్రియోసిస్, పీసీఓ ఎస్, గతంలో పెల్విక్ ప్రాంతంలో శస్త్రచికిత్స జరగడం, ఫాలోపియన్ ట్యూబ్‌లకు సంబంధించిన సమస్యలు, వీర్యకణాల పరీక్షలో అసాధారణ ఫలితాలు వంటి అంశాలు ఇందులో ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో ముందుగానే వైద్యుడిని సంప్రదించడం ద్వారా మరిన్ని పరీక్షలు లేదా చికిత్స అవసరమా అనేది నిర్ణయించుకోవచ్చు. వ్యక్తిగత పరిస్థితులకు అనుగుణంగా జీవనశైలి, పునరుత్పత్తి ఆరోగ్యం గురించి ముఖ్యమైన సంకేతాలను అందిస్తుంది. క్రమం తప్పిన నెలసరి, తీవ్రమైన నెలసరి నొప్పులు లేదా నెలసరి పూర్తిగా రాకపోవడం వంటి సమస్యలు గర్భధారణను ప్రభావితం చేసే కొన్ని పరిస్థితులతో సంబంధం కలిగి ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో గైనకాలజిస్ట్ లేదా ఫెర్టిలిటీ నిపుణులని ముందుగానే సంప్రదించడం ద్వారా అసలు కారణాన్ని గుర్తించేందుకు అవకాశం ఉంటుంది.

పునరుత్పత్తి ఆరోగ్యానికి సంబంధించిన అంశాలపై కూడా సలహా ఇస్తారు. చికిత్స తప్పనిసరిగా అవసరమా లేదా సహజంగా గర్భం కోసం ప్రయత్నించడం కొనసాగిం చవచ్చా అనే విషయాన్ని కూడా సంప్రదింపుల ద్వారా అర్థం చేసుకోవచ్చు. ఫెర్టిలిటీ నిపుణులని సంప్రదించాల్సిన సమయం వయసు, నెలసరి చక్రం, వైద్య చరిత్ర, గత గర్భధారణలు, దంపతుల్లో ఎవరికైనా ఇప్పటికే ఉన్న సంతానోత్పత్తి సంబంధిత సమస్యలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 35 ఏళ్లలోపు మహిళ ఏడాది పాటు గర్భం కోసం ప్రయత్నించినా గర్భం దాల్చకపోతే, 35 నుంచి 39 ఏళ్ల మధ్య వయసు ఉంటే ఆరు నెలల తర్వాత, 40 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉంటే ఇంకా ముందుగానే ఫెర్టిలిటీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

అయితే నెలసరి క్రమంతప్పడం, పునరుత్పత్తి ఆరోగ్య సమస్యలు, గతంలో పలుమార్లు గర్భస్రావం జరగడం లేదా ఇతర ఆందోళనలు ఉన్న దంపతులు అంతకంటే ముందుగానే వైద్య సలహా తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

# మేయర్ అభ్యర్థిపై పీటముడి..

# మాధవిరెడ్డి వర్గం కొత్త ఎత్తుగడ

- **కడప మేయర్ పీఠంపై టీడీపీలో కుంపటి**

**ఉమాదేవి అభ్యర్థిత్వంపై మాధవిరెడ్డి వర్గం గుర్రు**
**ప్రత్యామ్నాయంగా మహిళా డాక్టర్ పేరు తెరపైకి**
**రిజర్వేషన్ల ఖరారుకు ముందే రాజకీయ వేడి**



**కడప:** కడప నగరపాలక సంస్థ మేయర్ పీఠం చుట్టూ తెలుగుదేశం పార్టీలో రాజకీయ వేడి పెరుగుతోంది. మేయర్ స్థానం రిజర్వేషన్ అధికారికంగా ఖరారు కాకముందే ఆశావహుల మధ్య పోటీ, పార్టీలోని వర్గాల మధ్య విభేదాలు తెరపైకి వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మేయర్ స్థానం ఓసీ మహిళకు కేటాయించే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ గొంగల్‌రెడ్డి ఉమాదేవి పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అయితే, ఆమె అభ్యర్థిత్వంపై కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తోందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారిక నోటిఫికేషన్ వెలువడకముందే అభ్యర్థుల ఎంపికపై ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం టీడీపీలో అంతర్గత సమీకరణాలను బయటపెడుతోంది. గత ఎన్నికల్లో టీడీపీ తరపున ఏకైక కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహించిన ఉమాదేవికి పార్టీ అధిష్ఠానం నుంచి మద్దతు లభించే అవకాశముందన్న ప్రచారం సాగుతోంది. పార్టీ కోసం పనిచేసిన అనుభవం, గత ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలుపొందడం ఆమెకు అనుకూల అంశాలుగా భావిస్తున్నారు. మరోవైపు, మేయర్ అభ్యర్థి ఎంపికలో పార్టీ పట్ల నిబద్ధతతోపాటు స్థానిక రాజకీయ సమీకరణాలు, గెలుపు అవకాశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవిరెడ్డి వర్గం భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఉమాదేవి అభ్యర్థిత్వానికి ప్రత్యామ్నాయంగా రెడ్డెప్పగారి కుటుంబానికి చెందిన మహిళా డాక్టర్ పేరును ప్రతిపాదిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ ప్రతిపాదనపై పార్టీ అధిష్ఠానం అధికారికంగా స్పందించకపోవడంతో అభ్యర్థి ఎంపికపై స్పష్టత రావాల్సి ఉంది. మహిళా డాక్టర్ పేరును తెరపైకి తీసుకురావడం వెనుక స్థానిక రాజకీయ సమీకరణాలను పునర్వ్యవస్థీకరించే ప్రయత్నం ఉందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వివాదాలకు దూరంగా ఉండే అభ్యర్థిని ఎంపిక చేస్తే పార్టీలోని వివిధ వర్గాలను సమన్వయం చేయవచ్చన్నది ఆ వర్గం ఆలోచనగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఆమె గతంలో టీడీపీ కార్యక్రమాల్లో ఎంతవరకు పాల్గొన్నారు? పార్టీ కోసం పనిచేసిన అనుభవం ఉందా? స్థానికంగా కార్యకర్తలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి? అనే ప్రశ్నలు కూడా పార్టీలో చర్చకు వస్తున్నట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలన్న వాదన ఉమాదేవి మద్దతుదారుల నుంచి వినిపిస్తోంది. ఈ రెండు అభిప్రాయాల మధ్య సమన్వయం సాధించడం అధిష్ఠానానికి కీలక పరీక్షగా మారే అవకాశం ఉంది. మేయర్ అభ్యర్థి ఎంపికలో కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి వర్గం అభిప్రాయానికి ఎంత ప్రాధాన్యం లభిస్తుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది. కడప నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులను కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన బాధ్యత తమపై ఉందని ఆ వర్గం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఉమాదేవికి మొదటి నుంచీ మద్దతుగా ఉన్న టీడీపీ నాయకులు ఆమెకు అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కార్పొరేషన్ పరిధిలోని ఇతర ప్రాంతాలకు చెందిన నాయకుల మద్దతు కూడా అభ్యర్థి ఎంపికలో కీలకంగా మారవచ్చు. దీంతో ఎవరికి మద్దతు ఇవ్వాలి, ఎవరిని బరిలోకి దించాలి అనే అంశంపై పార్టీలో అంతర్గత చర్చలు, వ్యూహాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక కడప నగరపాలక సంస్థలో వైఎస్సార్‌సీపీకి ఉన్న క్షేత్రస్థాయి బలాన్ని కూడా టీడీపీ నాయకత్వం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగితే వైఎస్సార్‌సీపీకి అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్న అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే, ఎన్నికల ఫలితాలను ముందుగానే నిర్ధారించడం సాధ్యం కాదు. అభ్యర్థుల ఎంపిక, స్థానిక సమస్యలపై పోరాటం, కార్యకర్తల సమన్వయం, ప్రజల్లో ఉన్న ఆదరణ వంటి అంశాలు ఫలితాలను ప్రభావితం చేస్తాయి. ఈ నేపథ్యంలో టీడీపీలో అభ్యర్థి ఎంపికపైనే విభేదాలు కొనసాగితే పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంపై ప్రభావం పడే అవకాశం ఉంది. అదే సమయంలో, వైఎస్సార్‌సీపీ తన స్థానిక బలాన్ని నిలబెట్టుకునేందుకు ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందన్నది కూడా ఎన్నికల రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటుంది. మొత్తంగా కడప మేయర్ పీఠం చుట్టూ సాగుతున్న పరిణామాలు కేవలం ఒక అభ్యర్థి ఎంపికకే పరిమితం కావడం లేదు. పార్టీ పట్ల నిబద్ధతకు ప్రాధాన్యమివ్వాలా, స్థానిక నాయకత్వ అభిప్రాయానికి పెద్దపీట వేయాలా, గెలుపు అవకాశాలను దృష్టిలో పెట్టుకొని కొత్త ముఖాన్ని తెరపైకి తీసుకురావాలా అనే అంశాల మధ్య టీడీపీ నాయకత్వం నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. అయితే, మేయర్ స్థానానికి సంబంధించిన రిజర్వేషన్ అధికారికంగా ఖరారై, ఎన్నికల ప్రక్రియ స్పష్టత వచ్చిన తర్వాతే అభ్యర్థులపై తుది నిర్ణయం సాధ్యమవుతుంది. అప్పటివరకు ఉమాదేవి, మహిళా డాక్టర్ పేర్ల చుట్టూ సాగుతున్న ప్రచారాలు పార్టీలోని అంతర్గత సమీకరణాలకు సంకేతాలుగానే చూడాలి. అధిష్ఠానం తీసుకునే నిర్ణయం పార్టీ ఐక్యతపై, కడప నగర రాజకీయ వ్యూహంపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది రానున్న రోజుల్లో తేలనుంది.

# శీతాకాలంలో వీరికి శ్వాసకోశ సమస్యల ముప్పు

# ఎక్కువ టీకా తీసుకోవాలంటున్న వైద్యులు.

అక్టోబర్ నెల వచ్చిందంటే శీతాకాలంలో వ్యాపించే ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. ఈ వ్యాధుల నుంచి తీవ్రమైన అనారోగ్య ముప్పును తగ్గించుకోవడానికి టీకాలు తీసుకోవడం ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, ఉబ్బసం, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఫ్లూ సోకితే సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆరు నెలల వయసు నుంచి ఫ్లూ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే టీకా తీసుకున్నంత మాత్రాన వ్యాధి పూర్తిగా రాకుండా ఉంటుందని హామీ లేదు. కానీ ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు, తీవ్రమైన అనారోగ్యం, మరణ ముప్పును తగ్గించడంలో ఇవి సహాయపడతాయికోవిడ్ టీకాలు కూడా ముఖ్యమే..ఫ్లూ టీకాలతోపాటు కోవిడ్ టీకాలపై కూడా వైద్య నిపుణులు దృష్టి సారించాలని చెబుతున్నారు. గతంలో మాదిరిగా అందరికీ ఒకే విధమైన సిఫార్సులు లేకపోయినా, వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి కోవిడ్ టీకా ముఖ్యమని వైద్య సంఘాలు పేర్కొంటున్నాయి. కొన్ని వైద్య సంఘాలు పెద్దలందరూ టీకా తీసుకోవాలని సూచిస్తున్నాయి. పిల్లల్లో ఆరు నెలల నుంచి రెండేళ్లలోపు వారికి, అలాగే అధిక ముప్పు ఉన్న కాస్త వయస్సు పైబడిన పిల్లలకు టీకా ఇవ్వాలని అమెరికా పీడియాట్రిక్స్ నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. గర్భిణులు కూడా వైద్యుల సలహాతో టీకా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ సమయంలో కోవిడ్ టీకా తీసుకోవడం వల్ల గర్భస్రావం లేదా ఇతర సమస్యలు పెరుగుతాయని ఆధారాలు లేవని వారు పేర్కొంటున్నారు. టీకా తీసుకున్నాక ఇవి సాధారణమే..ఫ్లూ, కోవిడ్ టీకాలు తీసుకున్న తర్వాత సాధారణంగా ఇంజెక్షన్ ఇచ్చిన చోట నొప్పి, అలసట, తలనొప్పి, కండరాల నొప్పులు, స్వల్ప జ్వరం వంటి దుష్ప్రభావాలు కనిపించే అవకాశం ఉంటుంది. ఇవి సాధారణంగా తాత్కాలికంగానే ఉంటాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎంఆర్ఎన్ఏ సాంకేతికతతో తయారైన మోడెర్నా ఫ్లూ టీకా ఎంఫ్లూసివాను 50 ఏళ్లు పైబడినవారికి వినియోగించేందుకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ అనుమతించింది. ఒక అధ్యయనం ప్రకారం, 50 నుంచి 64 ఏళ్ల వయసువారిలో సాధారణ ఫ్లూ టీకాతో పోలిస్తే ఇది లక్షణాలతో కూడిన ఫ్లూ వ్యాధిని నివారించడంలో 27 శాతం ఎక్కువ ప్రభావవంతంగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ కొత్త టీకా తీసుకున్నవారిలో సాధారణ ఫ్లూ టీకాతో



పోలిస్తే దుష్ప్రభావాలు కొంత ఎక్కువగా కనిపించినట్లు వెల్లడైంది. అక్టోబర్ అనుకూలం..ఫ్లూ టీకా తీసుకోవడానికి అక్టోబర్ అనుకూలమైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. టీకా తీసుకున్న తర్వాత రక్షణ ఏర్పడడానికి సుమారు రెండు వారాలు పడుతుంది. అయితే ఆ తర్వాత కూడా శీతాకాలంలో టీకాలు అందుబాటులో ఉంటాయి. మరోవైపు శిశువులు, వృద్ధుల్లో తీవ్రమైన సమస్యలకు కారణమయ్యే ఆర్ఎస్వీ వైరస్ నుంచి రక్షణ పొందడం కూడా ముఖ్యం. 75 ఏళ్లు పైబడినవారు, ఈ వ్యాధుల నుంచి తీవ్రమైన అనారోగ్య ముప్పును తగ్గించుకోవడానికి టీకాలు తీసుకోవడం ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, ఉబ్బసం, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఫ్లూ సోకితే సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆరు నెలల వయసు నుంచి ఫ్లూ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే టీకా తీసుకున్నంత మాత్రాన వ్యాధి పూర్తిగా రాకుండా ఉంటుందని హామీ లేదు. కానీ ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు, తీవ్రమైన అనారోగ్యం, మరణ ముప్పును తగ్గించడంలో ఇవి సహాయపడతాయికోవిడ్ టీకాలు కూడా ముఖ్యమే..ఫ్లూ టీకాలతోపాటు కోవిడ్ టీకాలపై కూడా వైద్య నిపుణులు దృష్టి సారించాలని చెబుతున్నారు. గతంలో మాదిరిగా అందరికీ ఒకే విధమైన సిఫార్సులు లేకపోయినా, వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి కోవిడ్ టీకా ముఖ్యమని వైద్య సంఘాలు పేర్కొంటున్నాయి..ఫ్లూ, కోవిడ్ టీకాలు తీసుకున్న తర్వాత సాధారణంగా ఇంజెక్షన్ ఇచ్చిన చోట నొప్పి, అలసట, తలనొప్పి, కండరాల నొప్పులు, స్వల్ప జ్వరం వంటి దుష్ప్రభావాలు కనిపించే అవకాశం ఉంటుంది. ఇవి సాధారణంగా తాత్కాలికంగానే ఉంటాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎంఆర్ఎన్ఏ సాంకేతికతతో తయారైన మోడెర్నా ఫ్లూ టీకా ఎంఫ్లూసివాను 50 ఏళ్లు పైబడినవారికి వినియోగించేందుకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ అనుమతించింది. ఒక అధ్యయనం ప్రకారం, 50 నుంచి 64 ఏళ్ల వయసువారిలో సాధారణ ఫ్లూ టీకాతో పోలిస్తే ఇది లక్షణాలతో కూడిన ఫ్లూ వ్యాధిని నివారించడంలో 27 శాతం ఎక్కువ ప్రభావవంతంగా ఉన్నట్లు తేలింది. మరోవైపు శిశువులు, వృద్ధుల్లో తీవ్రమైన సమస్యలకు కారణమయ్యే ఆర్ఎస్వీ వైరస్ నుంచి రక్షణ పొందడం కూడా ముఖ్యం కొన్ని వైద్య సంఘాలు పెద్దలందరూ టీకా తీసుకోవాలని సూచిస్తున్నా యి. గర్భిణులు కూడా వైద్యుల సలహాతో టీకా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. గర్భధా రణ సమయంలో కోవిడ్ టీకా తీసుకోవడం వల్ల గర్భస్రావం లేదా ఇతర సమస్యలు పెరుగుతాయని ఆధారాలు లేవని వారు పేర్కొంటున్నారు. టీకా తీసుకున్నాక ఇవి సాధారణమే. పిల్లల్లో ఆరు నెలల నుంచి రెండేళ్లలోపు వారికి, అలాగే అధిక ముప్పు ఉన్న కాస్త వయస్సు పైబడిన పిల్లలకు టీకా ఇవ్వాలని 50 నుంచి 74 ఏళ్ల మధ్య వయసులో అధిక ముప్పు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న కొందరు వ్యక్తులు ఈ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గర్భధారణ చివరి దశలో టీకా తీసుకోవడం ద్వారా పుట్టబోయే శిశువుకు కూడా రక్షణ కల్పించవచ్చని చెబుతున్నారు. అయితే వయసు, ఆరోగ్య పరిస్థితి, గతంలో తీసుకున్న టీకాలను బట్టి సరైన నిర్ణయం తీసుకోవడానికి వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రైతులకు రుణాల మంజూరులో ఇబ్బందులు పెట్టొద్దు
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచన



**మానకొండూరు** మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ సూచించారు. రైతులకు రుణాలు మం జూరు చేసే విషయంలో ఎలాంటి ఇబ్బందులు కల్పించవద్దని, అవసరమైతే నిబంధనలను సరళతరం చేయాలని అన్నారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం పోరండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా గోపు తిరుపతిరెడ్డితో పాటు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాల అభివృద్ధికి పాత బకాయిలు ప్రతిబంధకంగా మారకుండా చూడాలన్నారు. బకాయిల వసూళ్ల విషయంలో ఉదాసీన వైఖరిని వీడి, అవసరమైతే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. అదే సమయంలో రైతులకు రుణాల మంజూరులో అనవసర జాప్యం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రస్తుతం లాభాల్లో కొనసాగుతున్న పోరండ్ల పీఏసీఎస్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా కూరగాయలు సాగు చేసే రైతులను ప్రోత్సహిస్తూ, వారి ఆదాయం పెరిగేలా సహకార సంఘం తరఫున అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి అక్బరుద్దీన్, స్థానిక సర్పంచ్ అసోద శ్రీనివాస్, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, ఒగ్గు దామోదర్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఉంటా రాజేందర్‌రెడ్డి, ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, పులి కృష్ణ, లింగాల శ్రీనివాస్, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, రావుల కృష్ణగౌడ్, అయితం వెంకన్న, పొన్నాల సంపత్, కేతిరెడ్డి లింగారెడ్డి, మేడి అంజయ్య, పోలు రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

- ఆదాయాన్నిచ్చే పంటలపై దృష్టి సారించాలి



**మానకొండూరు** మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటలను సాగు చేసేందుకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఆదివారం మానకొండూరు మండలం ఖాదర్‌గూడెం గ్రామంలో కనవేని కొమురయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ఎల్‌నినో ప్రభావం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని, దీని ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ముఖ్యంగా తక్కువ నీటితో సాగు చేయగలిగే, అధిక ఆదాయాన్ని అందించే కూరగాయల పంటల సాగును ప్రోత్సహించుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ దంపతులు పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన సర్పంచ్ కనవేని అక్షయ, శ్రీనివాస్ దంపతులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు.

ఖాదర్‌గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు అంకుస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనవేని అక్షయ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాద శ్రీనివా సరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ప్రసాద్ శ్రీనివాసరెడ్డి, సీఐ శ్రీలత, ఏఎంసీ మాజీ చైర్మన్ మరవెల్లి యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, నాయకులు రేమిడి శ్రీనివాసరెడ్డి, మీస సత్యనారాయణ, గొల్లెన కొమురయ్య, పేద తిరుపతిరెడ్డి, తోట శ్రీనివాస్, బుర్ర చంద్రశేఖర్, కుంభం చిరం జీవి, కనకం అశోక్, కోంద్ర సురేష్, రేవెల్లి రాజలింగం, ముక్కెర సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మానకొం డూర్ మండలం అన్నారం గ్రామంలో అంబేద్క ర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చే క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం మానకొ ండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు కిషన్, మందల మహేం దర్ తోపాటు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గన్నేరువరం సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

**కండువా కప్పిన కవ్వంపల్లి**



**గన్నేరువరం** మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మీనర్సు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అలాగే వార్డు సభ్యులు రాములు జన, బి శ్రీనివాస్, దురుముట్ల శ్రీనివాస్, తదితరులకు కూడా ఆయన పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి దళితులు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కట్కం తిరుపతి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మసుకు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మన్మోహన్ రావు, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, సీహెచ్ శ్రీధర్ రెడ్డి, తిరుపతి గౌడ్, ఉప సర్పంచ్ రామంచ స్వామి విజేందర్, సతీష్, నరేందర్ పరుశరాములు, కూన కొమరయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని మల్లయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో యువకుడు దూకిన ఘటన మరోసారి చర్చనీయాంశంగా మారిన ఎల్ఎండీ పోలీస్ స్టేషన్




**తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న ఘటన మరోసారి పోలీస్ శాఖ పనితీరుపై చర్చకు దారితీసింది. మోటార్ల చోరీ కేసులో విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన కిన్నెర అజయ్ అనే యువకుడు, పోలీసులు కొడతారనే భయంతో స్టేషన్‌పై నుంచి దూకినట్లు అతని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, అసలు ఏం జరిగింది? యువకుడు ఈ నిర్ణయం తీసుకోవడానికి దారితీసిన పరిస్థితులేమిటి? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. అయితే, ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు అధికారిక విచారణలో తేలాల్సి ఉంది గత కొంతకాలంగా తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ వివిధ కారణాలతో వార్తల్లో నిలుస్తుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో కీలకమైన ప్రాంతంలో, ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉన్న ఈ పోలీస్ స్టేషన్‌లో తగినంత మంది సిబ్బంది లేకపోవడం వల్ల శాంతిభద్రతల నిర్వహణపై ప్రభావం పడుతోందా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్‌కు అవసరమైన సిబ్బంది నియామకం, విధుల నిర్వహణ, పర్యవేక్షణ వంటి అంశాలపై సమగ్ర సమీక్ష అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో పనిచేసిన ఒక ఎస్ఐ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురైన అనంతరం, ఈ స్టేషన్‌కు పూర్తిస్థాయిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడానికి ఏవైనా పరిపాలనా కారణాలు ఉన్నాయా? లేక సిబ్బంది కొరతకు ఇతర కారణాలున్నాయా? అన్నది స్పష్టత రావాల్సిన అంశం. అయితే, గతంలో జరిగిన పరిణామాలకు ప్రస్తుత ఘటనకు ప్రత్యక్ష సంబంధం ఉందని నిర్ధారించే ఆధారాలు లేనందున, ఈ అంశాలన్నింటినీ విడివిడిగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఘటన నేపథ్యంలో ప్రధానంగా తలెత్తుతున్న ప్రశ్న ఒక్కటే. సమస్య సిబ్బంది కొరతలో ఉందా? స్టేషన్ స్థాయి అధికారుల పనితీరులో ఉందా? లేక ఉన్నతాధికారుల పర్యవేక్షణలో లోపాలున్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సి ఉంది. ఒకవైపు పోలీస్ సిబ్బందిపై పని ఒత్తిడి, మరోవైపు ప్రజలకు న్యాయం అందించాల్సిన బాధ్యత మధ్య సమతుల్యత పాటించడం పోలీస్ వ్యవస్థకు కీలకం. అదే సమయంలో విచారణకు వచ్చే వ్యక్తుల పట్ల చట్టబద్ధంగా, మానవీయంగా వ్యవహరించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత. కిన్నెర అజయ్ ఘటనలో అసలు ఏం జరిగింది యువకుడు స్టేషన్‌పై నుంచి దూకడానికి దారి తీసిన పరిస్థితులేమిటి? అతని బంధువులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత? విధి నిర్వహణలో ఎక్కడైనా లోపాలు జరిగాయా? అనే అంశాలను ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. సీసీటీవీ దృశ్యాలు, సంబంధిత పోలీస్ సిబ్బంది వాంగ్మూలాలు, ప్రత్యక్ష సాక్షుల వివరాలు, వైద్య నివేదికల ఆధారంగా వాస్తవాలను వెలికితీయడం ద్వారా ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయవచ్చు. ఒక పోలీస్ స్టేషన్ చుట్టూ పదేపదే వివాదాలు, ఆరోపణలు వినిపిస్తున్నాయంటే వాటిని కేవలం సాధారణ ఘటనలుగా పరిగణించకుండా, వాటి వెనుక ఉన్న కారణాలను విశ్లేషించడం అవసరం. తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉంటే దాన్ని పరిష్కరించాలి. విధి నిర్వహణలో లోపాలుంటే బాధ్యతను నిర్ధారించాలి. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమస్యలుంటే వాటిని సరిదిద్దాలి. అదే సమయంలో, నిర్ధారణ కాని ఆరోపణల ఆధారంగా ఎవరినీ దోషిగా చిత్రీకరించకూడదు.

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్ ప్రజల్లో భయాందోళనలు కాకుండా విశ్వాసాన్ని పెంపొందించాలి. కిన్నెర అజయ్ ఘటనకు సంబంధించిన నిజానిజాలు వెలుగులోకి రావడంతో పాటు, తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లోని పరిపాలనా, సిబ్బంది సమస్యలపై కూడా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తారా? బాధ్యులెవరైనా ఉంటే చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సి ఉంది. ఈ ఘటనపై పారదర్శకమైన విచారణ జరగడం, వాస్తవాలు ప్రజల ముందుకు రావడం ద్వారానే పోలీస్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయవచ్చు.

# షోల్డర్ ప్రెస్ వ్యాయామం అంటే ఏమిటి దీంతో కలిగే లాభాలేమిటి ఎలా చేయాలి



భుజాల కండరాలను బలోపేతం చేసుకోవడానికి షోల్డర్ ప్రెస్ వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుంది. డంబెల్స్, బార్‌బెల్ లేదా వ్యాయామ యంత్రం సహాయంతో చేసే ఈ వ్యాయామం భుజాల కండరాల అభివృద్ధికి తోడ్పడుతుంది. అయితే బరువులను తలపైకి ఎత్తే సమయంలో భుజాల కీలు, భుజం వెనుక భాగంలోని ఎముకలు, పొట్ట కండరాలు, పైవీపు కండరాలు సమన్వయంతో పనిచేయాలి. వ్యాయామం చేసే పద్ధతిలో పొరపాట్లు జరిగితే భుజాలు, మణికట్టు, నడుముపై అనవసరమైన ఒత్తిడి పడుతుంది. మరీ ఎక్కువ బరువులు ఎత్తడం, మోచేతులను అతిగా పక్కలకు చాపడం, నడుమును వెనక్కి వంచడం వంటి తప్పులు గాయాల ప్రమాదాన్ని పెంచుతాయి. అందువల్ల షోల్డర్ ప్రెస్ చేసేటప్పుడు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించడం అవసరం. సామర్థ్యానికి మించిన బరువు వద్దు.. ఈ వ్యాయామంలో చాలామంది చేసే మొదటి పొరపాటు తమ సామర్థ్యానికి మించిన బరువులను ఎంచుకోవడం. డంబెల్స్ లేదా బార్‌బెల్‌ను నియంత్రించలేనంత బరువుతో ఎత్తినప్పుడు, శరీరాన్ని వెనక్కి వంచడం, కాళ్ల సహాయంతో బరువును పైకి తోయడం లేదా వ్యాయామ కదలిక పరిధిని తగ్గించడం వంటి పొరపాట్లు జరుగుతాయి. దీంతో భుజాల కండరాలపై దృష్టి పెట్టాల్సిన వ్యాయామం మొత్తం శరీరానికి సంబంధించిన కదలికగా మారుతుంది. కాబట్టి సరైన నియంత్రణతో అన్ని పునరావృతాలను పూర్తి చేయగలిగే బరువును ఎంచుకోవాలి. క్రమంగా బరువును పెంచాలి కానీ, సాధ్యమైనంత ఎక్కువ బరువును ఎత్తడమే లక్ష్యంగా పెట్టుకోకూడదు. రెండో పొరపాటు మోచేతులను పూర్తిగా పక్కలకు చాపడం. ఓవర్‌హెడ్ ప్రెస్ చేసేటప్పుడు మోచేతులు నేరుగా పక్కలకు కాకుండా కొద్దిగా ముందువైపు ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయడం వల్ల భుజం వెనుక భాగంలోని ఎముకలు, పైచేయి కండరాలు సమన్వయంతో పనిచేయడానికి సహాయపడతాయి. అతిగా వెనక్కి వంచొద్దు.. మూడో పొరపాటు నడుమును అతిగా వెనక్కి వంచడం. బరువును పైకి ఎత్తేటప్పుడు వెనక్కి వంగాల్సి వస్తుంటే, ఎంచుకున్న బరువు ఎక్కువగా ఉంటుంది లేదా పొట్ట కండరాలను తగినంత బిగుతుగా ఉంచవు. ఇలా చేయడం వల్ల భుజాలపై పడాల్సిన పని తగ్గి, నడుముపై అనవసరమైన ఒత్తిడి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి పొట్ట కండరాలను బిగుతుగా ఉంచుతూ శరీరాన్ని స్థిరంగా ఉంచాలి. నాలుగో పొరపాటు బరువును పైకి తోయడానికి శరీరాన్ని ఊపడం లేదా మోకాళ్లను వంచి వేగాన్ని ఉపయోగించడం. షోల్డర్ ప్రెస్ అనేది నియంత్రణతో చేయాల్సిన బలవర్ధక వ్యాయామం. బరువును ఎత్తడానికి శరీరాన్ని ఊపాల్సి వస్తే, బరువును తగ్గించడం మంచిది. ఐదో పొరపాటు బరువులను వేగంగా కిందికి దించడం. బరువును పైకి ఎత్తిన తర్వాత గురుత్వాకర్షణకు వదిలేయకుండా, నెమ్మదిగా నియంత్రణతో భుజాల స్థాయికి తీసుకురావాలి. ఇలా చేయడం వల్ల కదలికపై నియంత్రణ కొనసాగుతుంది, వ్యాయామం మొత్తం కండరాలు పనిచేస్తాయి. మణికట్టు స్థానం ముఖ్యం.. ఆరో పొరపాటు మణికట్టు స్థానాన్ని పట్టించుకోకపోవడం. బరువును పట్టుకున్నప్పుడు మణికట్టు వెనక్కి వంగకుండా, ముంజేయికి సరళరేఖలో ఉండేలా చూసుకోవాలి. మణికట్టు అస్థిరంగా ఉంటే డంబెల్స్‌ను నియంత్రించడం కష్టమవుతుంది. దీనివల్ల మణికట్టు, ముంజేయి భాగాలపై ఒత్తిడి పెరుగుతుంది. అలాంటి స్థితిని కొనసాగించలేకపోతే బరువును తగ్గించాలి. ఇక ఏడో పొరపాటు భుజంలో నొప్పి ఉన్నప్పటికీ వ్యాయామాన్ని కొనసాగించడం. కండరాలు పనిచేస్తున్నట్లు అనిపించడం వేరు, తీవ్రమైన లేదా నిరంతరం పెరుగుతున్న నొప్పి కలగడం వేరు. షోల్డర్ ప్రెస్ చేసిన ప్రతిసారీ భుజంలో నొప్పి వస్తుంటే, ముఖ్యంగా కీలు వద్ద నొప్పి ఉంటే, బరువును పెంచుతూ వ్యాయామాన్ని కొనసాగించకూడదు. గతంలో భుజానికి గాయం అయినవారు లేదా ప్రస్తుతం భుజ సమస్యలతో బాధపడేవారు ఈ వ్యాయామాన్ని మార్చుకోవాల్సి వస్తుంది. అవసరమైతే అర్హత కలిగిన వైద్య నిపుణుడి సలహా తీసుకోవాలి.

ఎలా చేయాలి.. షోల్డర్ ప్రెస్‌ను సరైన పద్ధతిలో చేయాలంటే ముందుగా వీపుకు ఆధారం ఉన్న బెంచీపై కూర్చుని, పాదాలను నేలపై స్థిరంగా ఉంచాలి. డంబెల్స్‌ను భుజాల స్థాయిలో గట్టిగా పట్టుకోవాలి. పొట్ట కండరాలను బిగుతుగా ఉంచి, శరీరాన్ని స్థిరంగా ఉంచాలి. మోచేతులు నేరుగా పక్కలకు కాకుండా కొద్దిగా ముందు వైపు ఉండేలా చూసుకోవాలి. నడుమును అతిగా వంచకుండా డంబెల్స్‌ను నియంత్రణతో తలపైకి ఎత్తాలి. పైకి ఎత్తినప్పుడు కీళ్లపై అసౌకర్యం కలిగేలా బలవంతం చేయకూడదు. అనంతరం బరువులను నెమ్మదిగా తిరిగి భుజాల స్థాయికి తీసుకురావాలి. వ్యక్తి శారీరక సామర్థ్యం, భుజాల కదలిక పరిధి, శరీర నిర్మాణం, వ్యాయామ అనుభవాన్ని బట్టి చేతుల స్థానం, కదలిక పరిధిలో మార్పులు ఉంటాయి. తల వెనుక నుంచి బరువులను ఎత్తే షోల్డర్ ప్రెస్ పద్ధతికి భుజాల్లో ఎక్కువ కదలిక సామర్థ్యం అవసరం. అందువల్ల షోల్డర్ ప్రెస్ చేసేటప్పుడు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించడం అవసరం. సామర్థ్యానికి మించిన బరువు వద్దు.. అవసరమైతే అర్హత కలిగిన వైద్య నిపుణుడి సలహా తీసుకోవాలి. ఎలా చేయాలి.. షోల్డర్ ప్రెస్‌ను సరైన పద్ధతిలో చేయాలంటే ముందుగా వీపుకు ఆధారం ఉన్న బెంచీపై కూర్చుని, పాదాలను నేలపై స్థిరంగా ఉంచాలి. డంబెల్స్‌ను భుజాల స్థాయిలో గట్టిగా పట్టుకోవాలి. పొట్ట కండరాలను బిగుతుగా ఉంచి, శరీరాన్ని స్థిరంగా ఉంచాలి. మోచేతులు నేరుగా పక్కలకు కాకుండా కొద్దిగా ముందు వైపు ఉండేలా చూసుకోవాలి. ఈ వ్యాయామంలో చాలామంది చేసే మొదటి పొరపాటు తమ సామర్థ్యానికి మించిన బరువులను ఎంచుకోవడం. డంబెల్స్ లేదా బార్‌బెల్‌ను నియంత్రించలేనంత బరువుతో ఎత్తినప్పుడు, శరీరాన్ని వెనక్కి వంచడం, కాళ్ల సహాయంతో బరువును పైకి తోయడం లేదా వ్యాయామ కదలిక పరిధిని తగ్గించడం వంటి పొరపాట్లు జరుగుతాయి. దీంతో భుజాల కండరాలపై దృష్టి పెట్టాల్సిన వ్యాయామం మొత్తం శరీరానికి సంబంధించిన కదలికగా మారుతుంది. కాబట్టి సరైన నియంత్రణతో అన్ని పునరావృతాలను పూర్తి చేయగలిగే బరువును ఎంచుకోవాలి. క్రమంగా బరువును పెంచాలి కానీ, సాధ్యమైనంత ఎక్కువ బరువును ఎత్తడమే లక్ష్యంగా పెట్టుకోకూడదు. ఈ స్థానం అందరికీ అనుకూలంగా ఉండదు. ముఖ్యంగా భుజాల నొప్పి ఉన్నవారు లేదా గతంలో భుజానికి గాయమైనవారు అసౌకర్యం కలిగించే ఈ పద్ధతికి బదులుగా, తమకు సౌకర్యంగా ఉండే సాధారణ డంబెల్ లేదా వ్యాయామ యంత్రం ద్వారా చేసే షోల్డర్ ప్రెస్‌ను ఎంచుకోవచ్చు. అందరికీ ఒకే రకంగా ఉండదు. వేగాన్ని ఉపయోగించడం.. షోల్డర్ ప్రెస్ చేసేటప్పుడు ఎంత బరువు ఎత్తాలనే దానికి అందరికీ వర్తించే ఒకే ప్రమాణం లేదు. సరైన భంగిమను, నియంత్ర ణను కొనసాగిస్తూ నిర్ణయించిన పునరావృతాలను పూర్తి చేయగ లిగే బరువుతో ప్రారంభించాలి. చివరి పునరా వృతాల సమయంలో నడు మును అతిగా వంచ డం, శరీరాన్ని ఊపడం, భుజాలను పైకి ఎగరే యడం లేదా బరువుపై నియంత్రణ కోల్పోవడం జరుగుతుంటే, ఎంచు కున్న బరువు ఎక్కువగా ఉన్నట్లు భావించాలి. బరువును పైకి ఎత్తేటప్పుడు వెనక్కి వంగాల్సి వస్తుంటే, ఎంచుకున్న బరువు ఎక్కువగా ఉంటుంది లేదా పొట్ట కండరాలను తగినంత బిగుతుగా ఉంచవు.

షోల్డర్ ప్రెస్ భుజాలను బలోపేతం చేసే మంచి వ్యాయామ మే అయిన ప్పటికీ, ఎక్కువ బరువు ఎత్తడమే ఎప్పుడూ మెరుగైన ఫలితాలను ఇవ్వదు. సరైన పద్ధతి, స్థిరమైన శరీర భంగిమ, నియంత్రిత కదలికలు, తగిన బరువు అత్యంత ముఖ్యం. భుజాల నొప్పి నిరంతరం కొనసాగుతున్నా లేదా గతంలో గాయం అయినా, ఈ వ్యాయామాన్ని కొనసాగి ంచే ముందు నిపుణుల సలహా తీసుకోవాలి

# టీ20 చరిత్రలో రెండోసారి అరుదైన రికార్డు




టీ20 క్రికెట్‌లో బ్యాటర్లు చెలరేగితే స్కోరు ఎంత భారీగా ఉంటుందో భారత్, వెస్టిండీస్ జట్లు మరోసారి చూపించాయి. అక్టోబర్ 9న రాంచీలో జరిగిన రెండో టీ20లో ఇరు జట్లు కలిసి 501 పరుగులు చేశాయి. టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో ఒక మ్యాచ్‌లో 500కు పైగా పరుగులు నమోదవడం ఇది రెండోసారి. ఇంతకుముందు 2023లో సౌతాఫ్రికా, వెస్టిండీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో 517 పరుగులు నమోదయ్యాయి. తాజా మ్యాచ్‌లో భారత్ 249/5 స్కోరు చేయగా, వెస్టిండీస్ 18.3 ఓవర్లలో 252/4తో లక్ష్యాన్ని అందుకుంది.సంజూ శాంసన్ విధ్వంసంటాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు భారీ స్కోరు సాధించింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ కేవలం 41 బంతుల్లో 82 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఇషాన్ కిషన్ 22 బంతుల్లో 43 పరుగులు చేయగా, తిలక్ వర్మ 18 బంతుల్లో అజేయంగా 44 పరుగులు సాధించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 18 బంతుల్లో 40 పరుగులు చేయడంతో భారత్ స్కోరు 249/5కు చేరింది. ఈ స్కోరు భారీగా కనిపించినా, విండీస్ బ్యాటర్లు మరింత దూకుడుగా ఆడటంతో భారత జట్టుకు విజయం దక్కలేదు.షాయ్ హోప్ సెంచరీ250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోవడం ఎదురుదెబ్బగా మారింది. అయినా కెప్టెన్ షాయ్ హోప్ ఏమాత్రం ఒత్తిడికి లోనుకాకుండా బ్యాటింగ్ కొనసాగించాడు. అతడు కేవలం 45 బంతుల్లో అజేయంగా 102 పరుగులు చేశాడు. మరోవైపు షెర్ఫేన్ రదర్‌ఫోర్డ్ 37 బంతుల్లో 84 పరుగులతో భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను విండీస్ వైపు తిప్పారు. చివర్లో రొమారియో షెఫర్డ్ 13 బంతుల్లో అజేయంగా 34 పరుగులు చేయడంతో విండీస్ 252/4తో లక్ష్యాన్ని ఛేదించింది.భారత్‌పై వెస్టిండీస్ సాధించిన ఈ విజయం మరో అరుదైన రికార్డును సృష్టించింది. పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 250 పరుగులు లేదా అంతకంటే ఎక్కువ లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించడం ఇది రెండోసారి. 2023లో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌పై 259 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఈ విభాగంలో అగ్రస్థానంలో నిలిచింది. ఇప్పుడు భారత్‌పై 250 పరుగుల లక్ష్యాన్ని అందుకున్న వెస్టిండీస్ రెండో స్థానంలో నిలిచింది. రాంచీ మ్యాచ్‌లో మొత్తం 501 పరుగులు నమోదవడంతో, భారత్‌లో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఇదే అత్యధిక పరుగుల సమాహారంగా నిలిచింది. ఈ ఏడాది భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో నమోదైన 499 పరుగుల

# బంగారం ధరల్లో మళ్లీ మార్పు.. 10 గ్రాముల రేటు ఎంతో తెలుసా?





బంగారం ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి.. బులియన్ మార్కెట్ లో ఒక్కోసారి ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు.. ఇలా అంతర్జాతీయ పరిస్థితులు మార్కెట్ ధరలపై ప్రభావం చూపుతుంటాయి. కాగా.. ఇటీవల కాస్త తగ్గి ఊరటనిచ్చిన బంగారం ధరలు మళ్లీ పెరిగాయి.. ఆ తర్వాత స్థిరంగా కొనసాగుతున్నాయి. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా మంగళవారం అక్టోబర్ 6 ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ10 మేర తగ్గి.. రూ. 1,49,170 గా ఉంది. 22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర 10 తగ్గి.. రూ. 1,36,740 గా ఉంది.వెండి కిలో ధరపై రూ. 100 మేర తగ్గి.. రూ. 2,34,900 లుగా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. ప్రధాన నగరాల్లో ధరలు..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ. 1,49, 170, 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,44,900 ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,49,170 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,44,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 1,49,320, 22 క్యారెట్ల ధర రూ. 1,36,890 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,34,900 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,49,170, 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 గా ఉంది. వెండి కిలో ధర రూ. 234,900 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,49,170, 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 ఉంది. వెండి కిలో ధర రూ. 2,44,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రా ధర రూ. 1,49,170, 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 ఉంది. వెండి కిలో ధర రూ. 2,34,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# భారత్ ఓటమికి ఎవరినీ నిందించను.. గంభీర్ చెప్పిన అసలు మాట ఇదే




భారత్, వెస్టిండీస్ మధ్య రాంచీలో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో పరుగుల వరద పారింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 5 వికెట్లకు 249 పరుగులు చేసింది. ఇంత భారీ స్కోరు చేసినా భారత్‌కు విజయం దక్కలేదు. వెస్టిండీస్ 18.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 252 పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు కలిపి 501 పరుగులు చేశాయి. పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 250 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన రెండో జట్టుగా వెస్టిండీస్ నిలిచింది.భారత్ భారీ స్కోరు చేయడంలో బ్యాటర్లు కీలక పాత్ర పోషించారు. సంజూ శాంసన్ 33 బంతుల్లో 82 పరుగులు చేసి అదరగొట్టాడు. ఇషాన్ కిషన్ 43 పరుగులు చేయగా, శ్రేయస్ అయ్యర్ 40, తిలక్ వర్మ 44 పరుగులతో రాణించారు. అయితే వెస్టిండీస్ బౌలర్ రోస్టన్ చేజ్ మధ్య ఓవర్లలో మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శివమ్ దూబేలను ఔట్ చేసి భారత్ పరుగుల వేగానికి కొంతవరకు అడ్డుకట్ట వేశాడు. అతని బౌలింగ్ మ్యాచ్‌లో కీలక మలుపుగా నిలిచిందని కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసించాడు.ఓటమికి ఎవరినీ నిందించను: గంభీర్భారీ స్కోరు చేసినా మ్యాచ్‌ను కాపాడుకోలేకపోవడంపై గంభీర్ స్పందించాడు. “నేను ఎవరినీ నిందించను. 250 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయాం. వెస్టిండీస్ అద్భుతంగా ఆడింది. ఆ జట్టు విజయానికి అర్హమైనదే” అని స్పష్టం చేశాడు. క్యాచ్‌లు మిస్ కావడం క్రికెట్‌లో సహజమని, ఎవరూ కావాలని క్యాచ్ వదలరని చెప్పాడు. ఓటమికి ఒక్క ఆటగాడిని బాధ్యుడిగా చూపించడం సరికాదని, జట్టుగా ఇంకా మెరుగుపడాల్సి ఉందని తెలిపాడు.షాయ్ హోప్, రూథర్‌ఫోర్డ్ విధ్వంసం250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. అయినా కెప్టెన్ షాయ్ హోప్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను 45 బంతుల్లో 102 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 37 బంతుల్లో 84 పరుగులు చేసి భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 120 పరుగులు జోడించి మ్యాచ్‌ను వెస్టిండీస్ వైపు తిప్పారు. భారత బౌలర్ మయాంక్ యాదవ్ మూడు వికెట్లు తీసినా, ప్రత్యర్థి పరుగుల వేగాన్ని ఆపలేకపోయాడు.బ్యాటర్లకు అనుకూలించిన పిచ్రాత్రి సమయంలో మైదానంలో మంచు ఎక్కువగా పడటంతో బంతిని పట్టుకోవడం

# 20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక.. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?



భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.

భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత

20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి.

అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.

ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు

ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.

రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం

ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.

ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి

పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.

ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి

20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడిని కూడా

# 2031 వరకు కొత్త టోర్నీ లేనట్టే.. ఐసీసీకి షాకిచ్చిన బీసీసీఐ..?



క్రికెట్ క్యాలెండర్‌లో ఇప్పటికే ఉన్న అంతర్జాతీయ టోర్నమెం ట్లతో షెడ్యూల్ నిండిపోయింది. ఈ పరిస్థితుల్లో కొత్త పోటీలకు అవకాశం లేదని భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ స్పష్టం చేసినట్టు సమాచారం. దుబాయ్ లో జరిగిన ఐసీసీ క్రికెట్ ఆపరే షన్స్ వర్క్‌షాప్‌లో ఈ అంశంపై నెలల పాటు చర్చలు జరిగినా, కొత్త టోర్నమెంట్ ప్రతిపాదన లేకుండానే సమావేశం ముగి సింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆదాయాన్ని పెంచే మార్గాలపై ఐసీసీకి మెకిన్సే అండ్ కంపెనీ వ్యూహాత్మక నివేదిక ఇచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగా టీ20 ఫ్రాంచైజీ జట్లతో వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం, ఖాళీగా ఉన్న షెడ్యూల్ విండోల్లో నాలుగు దేశాల టీ20 టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం వంటి ఆలోచనలు పరిశీలనకు వచ్చాయి. ఈ ప్రతిపాదనలకు మూడు ప్రధాన క్రికెట్ బోర్డులు అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఆటగాళ్ల బిజీ షెడ్యూల్‌లో కొత్త టోర్నీలకు స్థలం లేదని అవి స్పష్టం చేశాయి. కొత్త పోటీని చేర్చాలంటే వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్ లేదా చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రస్తుత ప్రధాన టోర్నమెంట్లలో ఏదో ఒకదాన్ని తగ్గించాల్సి ఉంటుందని పేర్కొన్నాయి. అలాంటి మార్పు సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తమైంది.ఇక ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (ఔజ)కు సంబంధించి మార్పు వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది నుంచి డబ్ల్యూటీసీని 9 జట్లతో ఉన్న ప్రస్తుత ఫార్మాట్ నుంచి 12 జట్లకు పెంచే ఆలోచన ఉన్నట్టు సమాచారం. ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్, జింబాబ్వేలను కూడా టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో చేర్చే అవకాశం ఉంది. దీనిపై ఐసీసీ ఇంకా అధికారిక ప్రణాళికను సభ్య బోర్డులకు పంపలేదు. 2031 వరకు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ తమ ద్వైపాక్షిక షెడ్యూళ్లను ఖరారు చేసుకున్నట్టు నివేదిక పేర్కొంది. 2027 ఇంగ్లిష్ సమ్మర్‌లో తదుపరి డబ్ల్యూటీసీ యాషెస్‌తో ప్రారంభం కానుంది. 2028 ఆరంభంలో

# దీపావళికి బైక్ కొనాలని ప్లాన్ చేస్తున్నారా? దేశంలో అత్యంత చౌకైన 5 బైక్‌లు ఇవే..!



మీరు తక్కువ బడ్జెట్‌లో ఉండి, ఈ దీపావళి, పండుగ సీజన్‌లో కొత్త మోటార్‌సైకిల్ కొనాలనుకుంటే మార్కెట్‌లో అనేక కాంపాక్ట్ బైక్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటి ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర సుమారు రూ. 58,000 నుండి మొదలవుతుంది. వీటిలో 100 సిసి నుండి 110 సిసి వరకు ఇంజిన్ సామర్థ్యం గల బైక్‌లు ఉన్నాయి. అలాగే రోజువారీ వాడకానికి వీటి మైలేజ్ కూడా బాగుంటుంది.హీరో హెచ్ఎఫ్ 100: అత్యంత తక్కువ బడ్జెట్‌లో కొత్త బైక్మీరు తక్కువ బడ్జెట్‌లో బైక్ కొనాలనుకుంటే హీరో ఎఖీ 100 అత్యంత చౌకైన ఎంపికలలో ఒకటి. సెప్టెంబర్ 2026లో ఈ బైక్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర సుమారు 57,719 రూపాయలు. దీనితో ఇది ఈ జాబితాలో అత్యంత తక్కువ ధర కలిగిన బైక్‌గా నిలిచది.ఇంజిన్, ట్రాన్స్‌మిషన్: హీరో ఎఖీ 100 లో 97.2 ఛఛ ఎయిర్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజన్ ఉంది. ఈ ఇంజన్ సుమారు 8 ౧ు శక్తిని ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ ప్రకారం, ఈ బైక్ సుమారు 65-70 ౧ఎజూశ్రీ మైలేజీని ఇస్తుంది. అయితే ఇది పరిస్థితిని బట్టి మారవచ్చు.ఫీచర్స్: ఇందులో 97.2 సిసి ఇంజన్, 4-స్పీడ్ గేర్‌బాక్స్, తక్కువ బరువు, అల్లాయ్ వీల్స్, డ్రమ్ బ్రేకులు, ఇంటిగ్రేటెడ్ బ్రేకింగ్ సిస్టమ్ ఉన్నాయి. ఈ బైక్ రోజువారీ పట్టణ వినియోగానికి బాగుంటుంది.హీరో హెచ్ఎఫ్ డీలక్స్:

ఈ జాబితాలో రెండవ అత్యంత చౌకైన బైక్ హెచ్ఎఫ్ డీలక్స్, దీని ఎక్స్-షోరూమ్ (ఢిల్లీ) ధర రూ. 59,998 నుండి ప్రారంభమవుతుంది. ఎఖీ డీలక్స్ 97.2 ఛఛ ఎయిర్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజన్ గరిష్టంగా 5.9౧ఔ పవర్, 8.05 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్‌కు 4-స్పీడ్ గేర్‌బాక్స్ జత చేశారు. హీరో వెబ్‌సైట్ ప్రకారం, ఎఖీ డీలక్స్ ూ=ూ× మైలేజ్ 68 ౧ఎజూశ్రీగా ఉంది.ఇంజిన్, మైలేజీ: ఎఖీ డీలక్స్ 97.2 ఛఛ ఎయిర్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజన్ గరిష్టంగా 5.9౧ఔ పవర్, 8.05 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్‌కు 4-స్పీడ్ గేర్‌బాక్స్ జత చేసింది. హీరో వెబ్‌సైట్ ప్రకారం, ఎఖీ డీలక్స్ మైలేజ్ 68 ౧ఎజూశ్రీగా ఉంది.డీలక్స్ కొన్ని వేరియంట్లలో ఱ3ూ ఐడిల్ స్టాప్-స్టార్ట్ సిస్టమ్ ఉంటుంది. ఇది ట్రాఫిక్‌లో బైక్ ఎక్కువ సేపు నిశ్చలంగా ఉన్నప్పుడు ఇంజిన్‌ను ఆపివేసి, ఇంధనాన్ని ఆదా చేయడానికి సహాయపడుతుంది. ఇది కాకుండా ఇూజుచీూ ఫ్యూయల్ ఇంజెక్షన్, టెలిస్కోపిక్ ఫ్రంట్ సస్పెన్షన్, వెనుక అడ్జస్టబుల్ షాక్ అబ్జార్బర్, ×దీూ వంటి ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ 100 సిసి కంప్యూటర్ బైక్, ఆఫీసుకు, కాలేజీకి లేదా మార్కెట్‌కు రోజూ వెళ్లి రావడానికి ఒక బడ్జెట్ ఆప్షన్.



## హీరోలకు పాన్ ఇండియా మోజు ఎక్కువైంది

ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తెలుగు సినీ పరిశ్రమలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, ముఖ్యంగా స్టార్ హీరోల ప్రాజెక్ట్ ఎంపికలు, రచయితల తగ్గుతున్న ప్రాధాన్యతపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కామ్రేడ్ కళ్యాణ్ సక్సెస్ మీట్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. స్టార్ హీరోలు గతంలో మాదిరిగా ఎక్కువ సినిమాలు చేయకపోవడంపై ప్రశ్నించగా.., కోన వెంకట్ దీనికి ప్రధాన కారణం పాన్ ఇండియా మోజు అని స్పష్టం చేశారు. మంచి కథలు దొరకడం లేదన్న హీరోల వాదనను ఆయన పూర్తిగా ఖండించారు. కథలు లేవు, రావట్లేదన్నది నేను ఒప్పుకోను. నాకు అవకాశం ఇస్తే, ప్రతి హీరో దగ్గర కొంతమంది కొత్త డైరెక్టర్లను, రీసెంట్‌గా వచ్చిన డైరెక్టర్లను ప్రతి వీకెండ్ తీసుకెళ్లి కూర్చోబెట్టగలను విత్ స్టోరీ" అని ఆయన బలంగా చెప్పారు. హీరోలు కేవలం లార్జర్ దెన్ లైఫ్ కథలు, భారీ వసూళ్లు, పాన్ ఇండియా, పాన్ వరల్డ్, హాలీవుడ్ స్థాయి లక్ష్యాలతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.రూపొంది, ఆ తర్వాతే అల్టిమేట్‌గా పాన్ ఇండియా విజయాలుగా నిలిచాయని ఆయన గుర్తుచేశారు. కన్నడ చిత్రమైన "కాంతారా"ను కూడా ఆ భాష పరిశ్రమ కోసమే తీశారని, అది ప్రపంచవ్యాప్తంగా విజయం సాధిస్తుందని తీసినప్పుడు వారు ఊహించలేదని తెలిపారు. "కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో" అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీ పరిశ్రమలో రచయితల పాత్ర క్రమంగా తగ్గుముఖం పట్టడంపై కోన వెంకట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రచయితలంటూ ఒక ప్రత్యేక విభాగం ఉండేదని, ఇప్పుడు దర్శకులే రచయితలుగా కూడా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. త్రివిక్రమ్, కొరటాల చలేదని తెలిపారు. "కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో" అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీచలేదని తెలిపారు. "కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో" అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీ పరిశ్రమలో రచయితల పాత్ర క్రమంగా తగ్గుముఖం పట్టడంపై కోన వెంకట్ తీవ్ర ఆందోళందోళశివ, బాబీ, హరీష్ శంకర్ వంటి దర్శకులందరూ మొదట రచయితలుగానే తమ కెరీర్‌ను ప్రారంభించారని, వారంతా తన అసిస్టెంట్లుగా పనిచేశారని కోన వెంకట్ గుర్తు చేసుకున్నారు. "వీళ్ళందరినీ చూసిన తర్వాత డైరెక్షన్ చేయకూడదని ఫిక్స్ అయ్యాను," అని ఆయన అన్నారు. అదేవిధంగా దర్శకులకు ఉన్న గౌరవం, పారితోషికం రచయితలకు లభించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. "డైరెక్టర్ దగ్గరికి వచ్చేటప్పటికీ ఎందుకు ఇంత ఇవ్వాలి అని బేరం ఆడతారు, రైటర్స్ దగ్గరికి వచ్చేటప్పటికీ... ఇక వాళ్లు ఒకరోజు జూనియర్ ఆర్టిస్టులకి

## ఒకప్పుడు తినడానికి తిండి కూడా లేదు.. ఇప్పుడు కోట్ల ఆస్తులు.!

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇప్పుడు వెండితెరతో పాటు బుల్లితెర నటీమణులు కూడా ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంటున్నారు. తమ నటనతో పాటు వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నారు. అలాంటి వారిలో ఒకరు రష్మీ దేశాయ్. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఈ నటి.. ఇప్పుడు టెలివిజన్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. అయితే ఆమె జీవితంలో ఎదురైన కష్టాల గురించి తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోవాల్సిందే!రష్మీ దేశాయ్ పేరు హిందీ టెలివిజన్ ప్రేక్షకులకు సుపరిచితమే. తన అందం, నటనతో బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. కెరీర్ ప్రారంభంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. భోజ్‌పురి చిత్రాలతో నటిగా ప్రయాణం మొదలుపెట్టిన రష్మీ.. ఆ తర్వాత టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగింది. 2004లో విడుదలైన భోజ్‌పురి చిత్రం బల్మా బడా నాదన్తో సినీ రంగంలోకి ప్రవేశించిన ఆమె.. అనంతరం పలు భోజ్‌పురి సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హిందీ టెలివిజన్ సీరియల్స్‌తో విస్తృత గుర్తింపు సంపాదించుకుంది. ముఖ్యంగా ప్రేక్షకులను ఆకట్టుకునే నటనతో బుల్లితెరపై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకుంది.రష్మీ దేశాయ్ పేరు హిందీ టెలివిజన్ ప్రేక్షకులకు సుపరిచితమే. తన అందం, నటనతో బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. కెరీర్ ప్రారంభంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. భోజ్‌పురి చిత్రాలతో నటిగా ప్రయాణం మొదలుపెట్టిన రష్మీ.. ఆ తర్వాత టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగింది. 2004లో విడుదలైన భోజ్‌పురి చిత్రం బల్మా బడా నాదన్తో సినీ రంగంలోకి ప్రవేశించిన ఆమె.. అనంతరం పలు భోజ్‌పురి సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హిందీ టెలివిజన్ సీరియల్స్‌తో విస్తృత గుర్తింపు సంపాదించుకుంది. ముఖ్యంగా ప్రేక్షకులను ఆకట్టుకునే నటనతో బుల్లితెరపై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకుంది. రష్మీ దేశాయ్ కెరీర్‌లో బిగ్‌బాస్ రియాలిటీ షో కీలక మలుపుగా నిలిచింది. బిగ్‌బాస్ హిందీ సీజన్ 13లో పాల్గొన్న ఆమె.. తన ఆటతీరు, వ్యక్తిగత అభిప్రాయాలు, ఇంట్లోని ఇతర కంటెస్టెంట్లతో జరిగిన వాగ్వాదాలతో తరచూ వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా సిద్ధార్థ్ శుక్లాతో ఆమెకు జరిగిన గొడవలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ షో ద్వారా రష్మీకి మరింత గుర్తింపు లభించడంతో పాటు ఆమె వ్యక్తిగత జీవితం గురించి కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అప్పటికే టెలివిజన్ రంగంలో మంచి పేరు సంపాదించుకున్న ఆమెకు బిగ్‌బాస్ మరింత పాపులారిటీ తీసుకొచ్చింది. రష్మీ దేశాయ్ కెరీర్‌లో బిగ్‌బాస్ రియాలిటీ షో కీలక మలుపుగా నిలిచింది. బిగ్‌బాస్ హిందీ సీజన్ 13లో పాల్గొన్న ఆమె.. తన ఆటతీరు, వ్యక్తిగత అభిప్రాయాలు, ఇంట్లోని ఇతర కంటెస్టెంట్లతో జరిగిన వాగ్వాదాలతో తరచూ వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా సిద్ధార్థ్





## ఒక్కొక్కరికి నాగార్జున వాయింపు

బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10 శనివారం నాటి ఎపిసోడ్ వచ్చేసింది. రాజా చేయి వేస్తే అనే పాటతో ఎప్పటిలాగే ఎనర్జిటిక్ స్టెప్పులతో ఎంట్రీ ఇచ్చారు నాగార్జున. ముఖ్యంగా బ్లాక్ డ్రెస్ లో మరింత స్టైలీష్ గా మెరిసిపోయారు. ముందుగా కంటెస్టెంట్స్ ఆట తీరు గురించి నేరుగా ప్రేక్షకులతో మాట్లాడారు నాగ్. ఇక నిన్నటి ఎపిసోడ్ లో ప్రారంభంలోనే చరణ్ తో రోహిత్ మాట్లాడుతూ వెక్కి వెక్కి ఏడ్చాడు. షాలిని ఎక్కడ ఎలిమినేట్ అయిపోతుందోనని బాధగా ఉందంటూ చెప్పుకొచ్చారు. వెళ్లేవరకు నాతోనే ఉండరా..నాతో గొడవలేం పెట్టుకోకురా అని అంటుంది అంటూ తెగ ఏడ్చేశాడు లవర్ బాయ్ రోహిత్. అప్పుడే షాలిని వచ్చి అడగ్గా ఏం లేదంటూ కవర్ చేశాడు. ఇక తర్వాత ఒక్కొక్కరికి నాగార్జున వాయింపు స్టార్ట్ చేశాడు నాగ్. షాలినిని కన్ఫెషన్ రూంకు పిలిచాడు నాగ్. నామినేషన్స్ టైంలో సెలబ్రెటీలంతా కలిసి ఎవర్ని నామినేట్ చేయాలో డిస్కస్ చేసి నామినేట్ చేశారా అని నాగార్జున అడగడంతో నాకు అలా అనిపించింది సార్ అంటూ చెప్పుకొచ్చింది. దీంతో అసలు వీడియో చూపించి షాలిని బండారం బయటపెట్టాడు నాగార్జున. ఎవరెవరిని నామినేట్ చేయాలి అని అగ్ని పరీక్ష బ్యాచ్ మాట్లాడుకుంటున్న వీడియోను ప్లే చేశాడు. దీంతో షాలిని ఫ్యూజుల్ అవుటయ్యాయి. నామినేషన్స్ గురించి డిస్కషన్ చేయొద్దని ప్రతివారం చెప్పాను. అందరూ ఆపేశారు కానీ మీరు మాత్రం మారడం లేదు. నువ్వు లూప్ లోకి వెళ్లడమే కాకుండా అదే లూప్ లోకి అందర్నీ లాగుతున్నావు. వాళ్లు కలిసి ఆడుతున్నారని వాళ్ల మీద అలిగేషన్స్ చేశావ్ కదా. ఇప్పుడు చేసింది మీరే అంటూ కడిగిపారేశారు నాగ్.ఇక అపూర్వను అరుపూర్వ అని పిలిచారు నాగ్. ఎందుకు పిలిచానని అడగ్గా.. ఎక్కువగా అరుస్తున్నా అంటూ ఆన్సర్ ఇచ్చింది. ఎక్కువగా అరుస్తున్నా సర్ అని అపూర్వ చెప్పడంతో మరి ఇంత తెలిసినదానివి అరవడం తగ్గించుకోవచ్చు కదా అని అంటాడు నాగార్జున.ఇక రాంప్రసాద్ ఎఫ్ఐఆర్ అని అంటే ఎఫైర్ అన్నాడని షాలినిని రెచ్చగొడుతున్నావ్ అంటూ వీడియో చూపించి మరీ గాలి తీశారు. దీంతో రాం ప్రసాద్ తనను పెళ్లి చేసుకోవడానికే వచ్చావా.. అబ్బాయిని సెట్ చేయాలా లాంటి మాటలు మాట్లాడారని

## బిగ్‌బాస్ ఐదో వారం నామినేషన్స్‌లో ఏడుగురు కంటెస్టెంట్స్.



. డేంజర్ జోన్‌లో ఉన్నది ఎవరంటే?

బిగ్ బాస్ తెలుగు 10వ సీజన్ హోరాహోరీగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా నాలుగు వారాలు పూర్తి చేసుకుంది. ఇప్పుడు ఐదో వారంలోకి అడుగు పెట్టింది. మొదటి వారం చైత్ర ఎలిమినేట్ కాగా రెండో వారంలో కృష్ణుడు బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఇక మూడో వారం ఎలాంటి ఎలిమినేషన్ జరగలేదు. అయితే నాలుగో వారం అనూహ్యంగా సృష్టి వ్యాకరణం బిగ్ బాస్ నుంచి ఎలిమినేట్ అయ్యింది. ఇక సోమవారం అంటేనే బిగ్ బాస్ లో నామినేషన్ల రచ్చ ఉంటుంది. అయిదో వారం నామినేషన్ ప్రక్రియ కూడా రసవత్తరంగా సాగిందని తెలుస్తోంది. కంటెస్టెంట్ల ఒకరి తప్పులను మరొకరు చెప్తూ, మాటల యుద్ధానికి దిగారు. త్రిగుణ్, అపూర్వ, రోహిత్, ముఖేష్, వర్షిణి మధ్య ఎక్కువగా సంభాషణలు జరిగినట్టు ప్రోమోలు చూస్తే అనిపిస్తోంది. మరీ ముఖ్యంగా అపూర్వ, త్రిగుణ్ మధ్య మాటల యుద్ధం ఎక్కువగా అయినట్టు కనిపిస్తోంది. మధ్యలో ముఖేష్, వర్షిణిల పేర్లను కూడా అపూర్వ తీసినట్టు అనిపిస్తోంది. మొత్తానికి ఐదో వారం నామినేషన్స్ కూడా హోరాహోరీగానే జరిగినట్లు తెలుస్తోందిబిగ్ బాస్ 10 తెలుగు సీజన్ అయిదో వారంలో త్రిగుణ్, అమన్, రోహిత్, శాలిని, అపూర్వ, రాంప్రసాద్, చరణ్ నామినేట్ అయ్యారని సమాచారం. ఇదిలాఉటే ఈ వారం హౌస్ లో డబుల్ ఎలిమినేషన్ పక్కాగా ఉంటుందని టాక్. ఎందుకంటే



## బ్లడీ రోమియోగా న్యాచురల్ స్టార్..

ప్యారడైజ్ తర్వాత లుక్కు మార్చిన నాని.. మేకోవర్ అదిరిపోయిందిగాటాలీవుడ్ స్టార్ హీరో నాని తన ప్రయోగాత్మక చిత్రాలతో ఎప్పుడూ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంటారు. పాత్ర డిమాండ్ చేస్తే ఎంతటి విభిన్న గెటప్‌కైనా సిద్ధపడే ఆయన, తాజాగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'బ్లడీ రోమియో' కోసం పూర్తిగా కొత్త అవతారంలోకి మారిపోయారు. ఇటీవలి కాలంలో ది ప్యారడైజ్ సినిమా కోసం పూర్తిగా రగ్డ్, మాస్ లుక్‌లో కనిపించిన నాని, ఈ సినిమా కోసం అల్ట్రా-స్టైలిష్ అండ్ క్లాసీ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ కొత్త మేకోవర్‌కు సంబంధించిన లుక్ ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. ప్రముఖ సెలబ్రిటీ హెయిర్ డిజైనర్ ఆలిమ్ హకీమ్ చేతుల మీదుగా రూపుదిద్దుకున్న ఈ కొత్త లుక్‌లో నాని ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ట్రెండీ కర్లీ మల్లెట్ హెయిర్‌స్టైల్, దానికి తగినట్లుగా ధరించిన బ్లాక్ రౌండ్ సన్‌గ్లాసెస్ ఆయనకు సరికొత్త స్వాగ్‌ను తీసుకొచ్చాయి. దర్శకుడు సుజీత్ ఈ చిత్రం కోసం నానిని మునుపెన్నడూ చూడని సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ఈ భారీ యాక్షన్ డ్రామాను నిర్మిస్తున్నారు.ఈ చిత్రంలో నాని పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాల టాక్. ఒకవైపు నిపుణుడైన చెఫ్‌గా కనిపిస్తూనే, మరోవైపు ప్రమాదకరమైన ఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.గ్యాంగ్‌స్టర్ షేడ్స్‌ను ప్రదర్శించే సరికొత్త రోల్‌లో ఆయన నటిస్తున్నారు. "బ్లడీ రోమియో.. ది కిచెన్ ఓపెన్స్ సూన్" అంటూ వచ్చిన ప్రమోషనల్ అప్‌డేట్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. వంటశాల నేపథ్యంలో సాగే క్రైమ్ , యాక్షన్ డ్రామా ప్రేక్షకులకు ఒక కొత్త సినిమాటిక్ అనుభూతిని ఇస్తుందని చెప్పవచ్చు. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన కీలక షెడ్యూల్ లండన్‌లో ప్లాన్ చేశారు. రొటీన్ సినిమాలకు భిన్నంగా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ నాని కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందని అభిమానులు భావిస్తున్నారు.ఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందఈ సినిమా షూటింఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.గ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింద్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com